జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 20 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 288 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



## ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు


- సుప్రీంకోర్టు పాన్ ఇండియా గైడ్‌లైన్స్
- జాతీయ రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌కు పూర్తి నిషేధం
- అనధికార దాబాలు, హోటళ్లు 60 రోజుల్లో తొలగించాలి
- 75 రోజుల్లో అమలు నివేదిక సమర్పించాలని కేంద్రానికి ఆదేశం



## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

- రెండు ట్యాంకర్ల దాడిపై ఇరాన్‌కు భారత్ హెచ్చరిక
- రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు
- ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

# దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి



- పారదర్శకంగా ఉంటున్నాం
- ప్రజలకు నిజాలు చెబుదాం
- పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- వాస్తవాలను తెలియచేయడం ప్రధాన బాధ్యత
- ప్రభుత్వంపై, కూటమి పార్టీలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- వాటిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిందేనని నేతలకు సూచన
- ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి అందించే విషయంలో రాజీ పడకుండా పరిపాలన సాగిస్తున్నాం

**అమరావతి**

ప్రజలకు సంక్షేమం, ప్రభుత్వ సేవలు, రాష్ట్రాభివృద్ధి విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని కానీ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ కొత్త కార్యవర్గం బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులున్నా వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూనే ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి అందించే విషయంలో రాజీ పడకుండా పరిపాలన సాగిస్తున్నామని సీఎం అన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. కొందరు ప్రభుత్వం మీద - మిగతా3లో



## నిషేధిత జాబితాలో 1.95 కోట్ల ఎకరాలు!

- రాష్ట్రంలో కొన్నేళ్లుగా తీవ్ర అవస్థలు పడుతున్న అన్నదాతలు
- వెబ్‌లాండ్ గణాంకాల ప్రకారం మొత్తం భూముల విస్తీర్ణమే 3.3 కోట్ల ఎకరాలు
- మొత్తం భూముల్లో నిషేధిత జాబితాలోనే ఉన్న 59శాతం
- అవసరాలకు భూములు అమ్ముకోలేక అన్నదాతల అవస్థలు

**అమరావతి**

ఏపీలో నిషేధిత జాబితాలో 59 శాతం భూమి ఉందని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అంటే దాదాపు 1.95 కోట్ల ఎకరాలు 22ఎ లో ఉన్నాయి. వాటిలో దేవాదాయ, వక్ఫ్ భూముల తో పాటు పట్టా భూములు సైతం ఉన్నాయి. శాఖల మధ్య భూముల లెక్కల్లో తేడాలు, ఎంట్రీలో లోపాలు, సమన్వయలోపంతో నిషేధిత జాబితాలో చేరిన పట్టాదారులకి ఇబ్బందులు తప్పట్లేదు. 22ఎ నిషేధిత జాబితాలోని భూముల విస్తీర్ణం 1.95 కోట్ల ఎకరాలుగా రిజిస్ట్రేషన్, - మిగతా3లో

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?



- ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ సూటి ప్రశ్న
- ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదు
- ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..?
- ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదు



## బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం

- 22 మంది మృతి
- తమిళనాడులోని విరుదునగర్‌లోని బాణసంచా పరిశ్రమలో పేలుడు
- పలువురికి తీవ్ర గాయాలు
- మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

- రాష్ట్రంలో 6 ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాల ఏర్పాటు
- విధి విధానాలను నిర్ణయించిన ప్రభుత్వం
- ఆరు ప్రాజెక్టుల ద్వారా 84 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్
- రెండు కొత్త ప్రాజెక్టులకు టెండర్



**అమరావతి**

రాష్ట్రంలో విజయవాడ, తిరుపతిలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాజమహేంద్రవరం, నెల్లూరు, కర్నూలు, కడపలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియను నూతన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్) పూర్తి చేసింది. అయితే ఈ 6 ప్రాజెక్టుల ద్వారా 84 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఈ తరహా ప్లాంట్ల కోసం రోజుకు దాదాపు 4,693 టన్నుల చెత్త అవసరమని అంచనా ఉంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల ద్వారా 2027 నాటికి విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే టెండర్లు పూర్తయిన ప్రాజెక్టుల నుంచి వచ్చి నేరుగా విద్యుత్?ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు - మిగతా3లో



## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

- అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది
- బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- టీఎంసీ మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపణలు
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని టీఎంసీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైర్
- టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది

## కాంగ్రెస్ పార్టీని, వారి మిత్రపక్షాలను మహిళలు క్షమించరు

- ప్రతిచోటా 50 శాతం సీట్లు పెరుగుతాయి:
- డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటున్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలి
- ఢిల్లీలో కేంద్ర మంత్రులు, కూటమి నేతల మీడియా సమావేశం
- బిల్లును అడ్డుకుని మహిళలకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- గతంలో నాలుగుసార్లు డీలిమిటేషన్ చేశారు ఇవాళ కొత్తేం కాదు




**అమరావతి**

మహిళల ఆశలు, ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ చిదిమేసిందని కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ పార్టీ ఘోరమైన పాపం చేసిందని రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల ఆగ్రహాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రుచి చూస్తాయని అన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికి, పార్టీకి, ప్రాంతానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటున్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ - మిగతా3లో



## నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు

- పవన్ కల్యాణ్
- పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు
- సర్జరీ విజయవంతమైంది.. తన ఆరోగ్యం నిలకడగా ఉంది
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు

# 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన చేసింది. తమ దృష్టికి వచ్చిన 3 గంటల్లోగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి నకిలీ కంటెంట్‌ను రాజకీయ పార్టీలు తొలగించాలని పునరుద్ఘాటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మార్చి 15న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినప్పటి నుంచి ఇప్పటిదాకా 11వేలకుపైగా ఫేక్ కంటెంట్‌లతో కూడిన సోషల్ మీడియా పోస్ట్‌లు, యూఆర్ఎల్‌లను గుర్తించి చర్యలు తీసుకున్నామని ఈసీ వెల్లడించింది. ఆయా ఫేక్ కంటెంట్‌లను తొలగించి, వాటిని పోస్ట్ చేసిన వారిపై పోలీసు స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయించామని ఈసీ పేర్కొంది. వీటిపై బాధ్యుల నుంచి వివరణలు, ఖండనలను స్వీకరించినట్లు కేంద్ర ఎన్నిక ల సంఘం తెలిపింది. సోషల్ మీడియా, ఏఐ జనరేటెడ్ కం టెంట్‌లతో ముడిపడిన చట్టపరమైన నిబంధనలను రాజకీయ పార్టీలన్నీ తు.చ తప్పకుండా పాటించేలా ఎన్నికలు జరుగుతు న్న అన్నిచోట్లా పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది.

**సీ-విజిల్ : 3,10,393 ఫిర్యాదుల పరిష్కారం**

మార్చి 15 నుంచి ఇప్పటివరకు తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన 3,10,393 ఫిర్యాదులను పరిష్కరించినట్లు ఈసీ తెలిపింది. వీటిలో దాదాపు 96.01 శాతం పరిష్కారాలను, ఫిర్యాదు అందిన 100 నిమిషాలలోపే సాధించామని పేర్కొంది. ప్రజలతో పాటు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సీ -విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తమకు సమాచారాన్ని అందించారని చెప్పింది.




**ఏఐ కంటెంట్‌పై లేబుల్‌ను పెట్టాల్సిందే!**

"రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రచార ప్రతినిధులు ఒకవేళ సోషల్ మీడియా వేదికల్లో ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను పోస్ట్ చేస్తే కచ్చితంగా దానికి ఏఐ జనరేటెడ్ లేదా సింథటిక్ కంటెంట్ లేదా డిజిటల్లీ ఎన్‌హ్యాన్స్‌డ్ లేదా ఏఐ ఆల్టర్డ్ కంటెంట్ అనే లేబుల్‌ను వినియోగించాలి. దీంతోపాటు ఆ పోస్ట్ చేస్తున్న సంస్థ వివరాలనూ బహిర్గతపర్చాలి. ఎన్నికల పారదర్శకత, ఓటర్ల విశ్వాసాన్ని పొందేందుకు ఇవన్నీ చేయాల్సిందే. అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉండే పోస్టులను ఐటీ చట్టం కింద నోటిఫై చేయబడిన ఐటీ నోడల్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నారు. అన్ని చోట్లా పోలింగ్ తేదీలకు ముందు 48 గంటల పాటు కచ్చితంగా నిశ్శబ్ద కాలాన్ని పాటించాలి. ఈ వ్యవధిలో ఏ రూపంలోనూ అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రచారం చేయకూడదు. దీన్ని మీడియా వేదికలు, టీవీ ఛానళ్లు, రేడియోలు, పత్రికలు, సోషల్ మీడియా పాటించాల్సిందే" అని ఈసీ ఓ ప్రకటనలో తెలిపింది.

**మహిళా కోటాపై ప్రధాని ప్రసంగం కోడ్ ఉల్లంఘన- ఈసీకి సీపీఎం, సీపీఐ లేఖ**

లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ల బిల్లుపై దేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి సీపీఎం, సీపీఐ ఆదివారం లేఖ రాశాయి. తమిళనాడు, బంగాల్‌లలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆ పార్టీలు ఆరోపించాయి. ఈ మేరకు ప్రధాని చేసిన ప్రసంగాన్ని భారత ప్రభుత్వ మీడియా సంస్థ దూరదర్శన్‌లో ప్రసారం చేయడంపైనా అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి. దేశ ప్రజల్లోకి రాజకీయపరమైన సందేశాన్ని పంపేందుకు ప్రభుత్వ మీడియా సంస్థను ప్రధాని వినియోగించుకోవడం అనేది స్వేచ్ఛా, పారదర్శక ఎన్నికల సూత్రానికి విరుద్ధమని సీపీఎం, సీపీఐ పేర్కొన్నాయి. మార్చి 15 నుంచే అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అసోం, పుదుచ్చేరి, కేరళలలో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న, బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఈ అన్నిచోట్లా ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల ప్రక్రియ మే 4న జరగనుంది.

# బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం

తమిళనాడులోని ఓ ప్రైవేటు బాణసంచా కర్మాగారంలో ఘోర ప్రమాదం సంభవించింది. విరుద్ నగర్ సమీపంలోని కట్టనార్‌పట్టిలో ఉన్న ఓ బాణసంచా తయారీ పరిశ్రమలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో 22 మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బాణాసంచా పేలుడు ధాటికి కలిగిన ప్రకంపనలు 10 కి.మీ దూరం వరకు విస్తరించాయని స్థానికులు చెబుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రస్తుతం సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు ధాటికి బాణసంచా తయారీ పరిశ్రమ పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు తీవ్రతకు పరిసరాలు కంపించిపోయా యి. సమీప ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ విషాధ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని మంత్రులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని సూచించారు. "విరుదునగర్ జిల్లా కాటానార్‌పట్టి బాణసంచా ఫ్యాక్టరీ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సహాయక చర్యలను వేగవంతం చేయడా నికి, బాధిత కుటుంబాలను ఓదార్చడానికి గౌరవ మంత్రులు కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని కోరాను. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించాను."

**దిగ్భ్రాంతికరం**

మరోవైపు ఈ పేలుడు ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారీ ప్రాణనష్టం సంభవించడం తమను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని



ఆకాంక్షించారు.

**కారణం ఏమిటి?**

తమిళనాడు విరుదునగర్ జిల్లా కాటునార్‌పట్టిలో ముత్తుమాణికంకు చెందిన 'వనజ ఫైర్‌క్రాకర్' ఫ్యాక్టరీ ఉంది. దీనికి ప్రభుత్వ అనుమతి ఉంది. ఈ కర్మాగారంలోని 10కి పైగా గదులు ఉన్నాయి. వాటిలో సుమారు 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రోజు సెలవు దినం అయినప్పటికీ, ఫ్యాక్టరీ ముందు భాగంలోని వరాండాలో బాణసంచా తయారీ, ముడి పదార్థాల నిర్వహణ పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే ముడి పదార్థాలు ఒకదానికొకటి రాపిడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు ప్రాథమిక సమాచారం. దీనితో క్షణాల వ్యవధిలోనే మంటలు ఫ్యాక్టరీ అంతటా వేగంగా వ్యాపించి భారీ పేలుడు సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటనలో అక్కడికక్కడే 22 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్ర గాయాలతో విరుదునగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. దీనివల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా, ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, సహాయక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

**ఇంతకు ముందు కూడా!**

కొన్ని రోజుల క్రితమే విరుదునగర్ సమీపంలోని వెంబకోట్టై ప్రాంతంలో జరిగిన బాణసంచా ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురు మరణించారు. మళ్లీ అదే జిల్లాలో ఇంత భారీ స్థాయిలో ప్రాణనష్టం జరగడం స్థానిక ప్రజల్లో తీవ్ర దిగ్భ్రాంతిని, భయాందోళనలను కలిగిస్తోంది.

# ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు ప్రమాదాలకు కేంద్రాలుగా మారకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాలనాపరమైన నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల లోపాలు ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోడ్డు భద్రతను బలోపేతం చేయడానికి దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా జాతీయ రహదారులపై భారీ, వాణిజ్య వాహనాల పార్కింగ్‌పై పూర్తిగా నిషేధం విధిస్తూ కఠిన ఆదేశాలు ఇచ్చింది. 2025 నవంబర్ 2, 3 తేదీల్లో రాజస్థాన్‌లోని ఫలోడి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యవస్థాపరమైన లోపాలను పరిశీలించిన అనంతరం దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలను ప్రకటించింది. దేశంలో మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారులు కేవలం 2 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, మొత్తం రోడ్డు ప్రమాద మర ణాల్లో దాదాపు 30 శాతం వాటిపైనే జరుగుతున్నాయని సుప్రీంకోర్టు గమనించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. నివారించగల కారణాల వల్ల ఒక్క ప్రాణం కూడా కోల్పోవడం రాష్ట్ర వ్యవస్థ వైఫల్యమని ధర్మాసనం స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కేవలం ప్రాణాలను రక్షించడం మాత్రమే కాకుండా, సురక్షిత వాతావరణాన్ని కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. మానవ ప్రాణాల రక్షణ కంటే ఆర్థిక లేదా పరిపాలనా పరిమితులు ముఖ్యమవ్వవని తేల్చిచెప్పింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జాతీయ రహదారుల క్యారేజ్‌వే, పేవ్డ్ షోల్డర్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ వాహనాలు నిలపకూడదు. కేవలం ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ బేలు, లే-బైలు లేదా రహదారి పక్కన ఏర్పాటు చేసిన సదుపాయాల వద్ద మాత్రమే



వాహనాలను నిలపాలి. ఈ నిబంధనల అమలుకు అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్) వినియోగించాలి. రియల్‌టైమ్ అలర్ట్‌లు, ఏఐ ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలు, ఈ- చలాన్ల ద్వారా ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జాతీయ రహదారుల రైట్ ఆఫ్ వే పరిధిలో కొత్తగా దాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలు నిర్మించడం తక్షణమే నిషేధించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇప్పటికే ఉన్న అనధికార నిర్మాణాలను 60 రోజుల్లోపు తొలగించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేసింది. హైవే భద్రతా జోన్లలో ఎలాంటి కొత్త లైసెన్సులు లేదా ఎన్ఓసీలు ఇవ్వాలంటే ముందుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ లేదా పీడబ్ల్యూడీ అనుమతి తప్పనిసరి. ఇప్పటికే జారీ చేసిన లైసెన్సులను 30 రోజుల్లోపు సమీక్షించాలని సూచించింది. ప్రతి జిల్లాలో జాతీయ రహదారులు ఉన్న చోట జిల్లా స్థాయిలో రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎన్‌హెచ్ఏఐ, పీడబ్ల్యూడీ, స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండాలని పేర్కొంది. ఈ టాస్క్ ఫోర్స్ 15 రోజుల్లోపు ఏర్పాటై పనులు ప్రారంభించాలి. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. సరైన లైటింగ్, స్పీడ్ డిటెక్టర్లు, సీసీటీవీ కెమెరాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. హైవే పట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ మార్గదర్శకాల అమలుపై కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల నుంచి సమాచా రం సేకరించి 75 రోజుల్లోపు సుప్రీంకోర్టుకు నివేదిక సమ ర్పించాలని ఆదేశించింది. అవసరమైతే సంబంధిత సంస్థలు పరస్పరం సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవా లని సూచించింది. మొత్తంగా, రోడ్డు భద్రతను రాజ్యాంగ బద్ధమైన బాధ్యతగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎక్కడైనా రహదారులపై నిర్లక్ష్యం వల్ల ప్రాణనష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

పార్లమెంట్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లు- 2026 ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ద్రోహం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలే శిక్షిస్తారని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కాంగ్రెస్‌తో కుమ్మక్కై మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదాన్ని అడ్డుకుందని మండిపడ్డారు. పార్లమెంట్‌లోనూ, రాష్ట్ర అసెంబ్లీలలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఈ బిల్లును టీఎంసీ మహిళా సాధికారతకు వ్యతిరేకమనే కారణంతో అడ్డుకుందని దుయ్యబట్టారు. బంగాల్‌లోని బిష్ణుపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. "పార్లమెంట్‌లో టీఎంసీ మహిళలకు ఏ విధంగా ద్రోహం చేసిందో మనం చూశాం. మహిళా సాధికారతకు వ్యతిరేకం కాబట్టే రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ఆమోదాన్ని అడ్డుకునేందుకు టీఎంసీ కాంగ్రెస్‌తో కలిసి కుట్ర పన్నింది. బీజేపీ గుర్తింపు అనేది మహిళా సాధికారతతోనూ, వారి భద్రత, రక్షణతోనూ ముడిపడి ఉంది. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు బీజేపీపై తమ ఆశీస్సులను కురిపిస్తున్నారు. ఒక అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో మహిళల పాత్ర విస్తృతం కావాలని, రాజకీయాల్లోకి మరింత మంది నారీమణులు రావాలని మేము కోరుకుంటున్నాం. కానీ రాష్ట్రంలోని సోదరీమణులకు, కుమార్తెలకు టీఎంసీ ఏ విధంగా ద్రోహం చేసిందో బంగాల్ ప్రజలు మరోసారి చూశారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని అధికార పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుంది. టీఎంసీకి మహిళా సాధికారత గానీ, నారీమణులకు రిజర్వేషన్లు గానీ వద్దు" అని మోదీ పేర్కొన్నారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం నిరాకరిస్తూ టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మోదీ ఆరోపించారు. చొరబాటుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రతి చట్టాన్ని, ప్రతి నియమాన్ని టీఎంసీ ఉల్లంఘిస్తోందని, కానీ మహిళా సాధికారతను మాత్రం వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. అలాగే మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో టీఎంసీ నిమ్మగ్నమైందని, అది రాజ్యాంగ స్ఫూర్తి గొంతునొక్కడమేనని విమర్శించారు. టీఎంసీ సర్కార్ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును అవమానించిందని దుయ్యబట్టారు. గిరిజన వర్గాల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికార టీఎంసీకి చెందిన గూండాలు, సిండికేట్‌లకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలకు ముందు (ఏప్రిల్ 29లోపు) పోలీసుల ఎదుట లొంగిపోవడానికి వారికి ఒక చివరి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. మే 4 తర్వాత ఎవరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు.

**'టీఎంసీ, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీలు'**

"గిరిజన వ్యతిరేక పార్టీ టీఎంసీ. ప్రపంచమంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును గౌరవిస్తోంది. కానీ గిరిజన వ్యతిరేక వైఖరి కలిగిన టీఎంసీ ఆమెను అవమానిస్తోంది. బంగాల్‌కు రాష్ట్రపతి వచ్చినప్పుడు, టీఎంసీ ఆమెను ఏ విధంగా అవమానించిందో దేశమంతా చూసింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానాన్ని బంగాల్ సోదరీమణులు ఎప్పటికీ మర్చిపోరు. టీఎంసీ, కాంగ్రెస్ రెండూ గిరిజన వ్యతిరేక పార్టీలే. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపదీ ముర్ముకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టాయి. మరికొద్ది రోజుల్లో జరగబోయే బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు చరిత్రాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు టీఎంసీని అంతం చేస్తారు. ఈ వాతావరణం, ఉత్సాహం, ప్రేమ నిర్మమ్ సర్కార్ (క్రూరమైన ప్రభుత్వం) పట్ల ప్రజలకు ఉన్న ఆగ్రహానికి ప్రతీక" అని మోదీ తెలిపారు. బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత రేషన్‌తో పాటు మాతృ శక్తి భరోసా కార్డు ద్వారా ఏటా రూ. 36,000 ఆర్థిక సహాయం అందిస్తామని మోదీ తెలిపారు. మహిళలకు ఇళ్లు కట్టుకోవడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ. 1.5 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. మహిళల భద్రత, అభివృద్ధే బీజేపీకి అత్యంత ప్రాధాన్య అంశాలని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన అసోం, త్రిపుర, ఒడిశా, బిహార్‌లలోని బీజేపీ ప్రభుత్వాల పాలనలో మహిళలు పొందుతున్న ప్రయోజనాలను టీఎంసీ ప్రభుత్వ అవినీతి కారణంగా బంగాల్ మహిళలు పొందడం లేదన్నారు. బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే పేదలకు అందే ఉచిత రేషన్‌ను దొంగిలించే సాహసం ఎవరూ చేయలేరని పేర్కొన్నారు. ఈ బంగాల్ ఎన్నికలు సరికొత్త చరిత్రను సృష్టించబోతున్నాయని స్పష్టం చేశారు. టీఎంసీ భయయుగం ముగియబోతోందన్నారు. బీజేపీ విశ్వాసయుగం ప్రారంభం కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

**న్యూఢిల్లీ:** హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై దాడి తర్వాత ఇరాన్‌ను భారత్ హెచ్చరించింది. ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసింది. శనివారం హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకాదళం కాల్పులు జరిపిన



రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదివారం ధృవీకరించారు. అయితే, ఈ కాల్పుల ఘటనలో నౌకల్లోని క్యాబిన్ అద్దాలు పగిలినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని భారత అధికారులు టెహ్రాన్‌కు స్పష్టం చేశారు. భారతీయ నౌకలు, నావికుల భద్రతను నిర్ధారించడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలోని ఇరాన్ రాయబారిని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పిలిపించింది. హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై ఇరాన్ దళాలు కాల్పులు జరుపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌కు వచ్చే నౌకలకు సురక్షిత ప్రయాణాన్ని త్వరగా పునఃప్రారంభించాలని ఇరాన్ రాయబారిని కోరింది. భారత్ ఆందోళనలను తమ దేశానికి తెలియజేస్తానని ఇరాన్ రాయబారి హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు భారత నౌకలపై కాల్పుల సంఘటనను ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి తేలికగా తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తనకు తెలియవని ఏఎన్ఐకు చెప్పారు. 'ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. మీరు ప్రస్తావించిన ఈ సంఘటన గురించి నాకు ఏమీ తెలియదు. అంతా సర్దుకుంటుందని, ఈ సమస్య పరిష్కారమవుతుందని మేం ఆశిస్తున్నాం' అని ఇలాహి అన్నారు.

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?

తమ అణు కార్యక్రమం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ హక్కులను కాలరాయడానికి నువ్వెవరు అని ట్రంప్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇరాన్ తన అణు హక్కులను ఉపయోగించకూడదని ట్రంప్



అంటున్నారని, కానీ ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదని ఎద్దేవా చేశారు. ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..? అని పెజెష్కియన్ నిలదీశారు. ఈ వ్యాఖ్యలను ఆదివారం ఇరానియన్ స్టూడెంట్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించగా.. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రచురించింది. ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదని పెజెష్కియాన్ స్పష్టంచేశారు. అమెరికా చర్యలు ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. కాగా తాత్కాలిక కాల్పుల విరమణ బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో పెజెష్కియన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమ అణు హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని ఇరాన్ తేల్చిచెబుతోంది. మరోవైపు వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య అణు ఒప్పందం సహా పలు అంశాలపై రేపు మరో దఫా చర్చలు జరగవచ్చని తెలుస్తోంది. అయితే ఈ చర్చలవల్ల పెద్దగా ఉపయోగం లేదని, ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా అంతరాలు ఉన్నాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ శనివారం రాత్రి తెలిపారు.

# పీలేరులో 'ఆపరేషన్ వజ్రప్రహార్' మెరుపు దాడులు
# 450 ఇళ్లలో సోదాలు పకడ్బందీగా తనిఖీలు




**మదనపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో మాదకద్రవ్యాల కట్టడికి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా, రాయచోటి సబ్ డివిజన్ లోని పీలేరు పట్టణ పరిధిలోని శ్రీనాధపురం కాలనీ మరియు రాజీవ్ నగర్ కాలనీల్లో ఆదివారం వేకువజామున భారీ 'మెగా కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు.ఏపీ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఐజీపీ (ఈగల్ చీఫ్) శ్రీ ఏ.కే. రవి కృష్ణ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ సూచనలతో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.రాయచోటి డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ నేతృత్వంలో సుమారు 60 మందికి పైగా పోలీసు అధికారులు, ఈగల్ టీమ్ సభ్యులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెంచడంలో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అనుమానాస్పద ఇళ్లు, అద్దె భవనాలు మరియు ఖాళీ ప్రదేశాల్లో జరిపిన ఈ సోదాల్లో గణనీయమైన ఫలితాలు కనిపించాయి. మొత్తం 450 ఇళ్లు, 1200 మంది వ్యక్తులు. 214 వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో సరైన పత్రాలు లేని 64 మోటార్ సైకిళ్లు, 5 ఆటోలు, 1 ఇన్నోవా కారుపై చట్టపరమైన చర్యలుతీసుకున్నారు.శ్రీనాధపురం కాలనీకి చెందిన నీళ్ళ శివ శంకర్ వద్ద నుండి 15 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కేవలం తనిఖీలతో సరిపెట్టకుండా, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించిన అధికారులు, వారిని సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, కుటుంబాలపై వాటి ప్రభావం గురించి పోలీసులు వివరించారు. ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేయించారు."డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం. ఈ దిశగా నిరంతరం నిఘా కొనసాగుతుంది" అని రాయచోటి డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ స్పష్టం చేశారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించేవారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసాఇచ్చారు.అత్యవసర సమాచారం కోసం ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 పోలీస్ హెల్ప్‌లైన్ 112 కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.ఈ ఆపరేషన్‌లో పీలేరు సీఐ యుగంధర్, కలికిరి సీఐ అనిల్ కుమార్, సబ్ డివిజన్ ఎస్ఐలు, ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంటాడి కత్తులతో యువకుడి హత్య



**నంద్యాల ఎప్రిల్ = 19 ప్రజాజ్యోతి** నంద్యాల: జిల్లా నంద్యాల మండలం కొత్తపల్లె మెట్ట సమీపంలో ఆదివారం ఉదయం యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఉదయం సమయంలో జరిగిన ఈ ఘటనలో దుండగులు యువకుడిని వెంటాడి, కత్తులతో దాడి చేసి హతమార్చారు. పోలీసుల సమాచారం మేరకు మృతుడు బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా (28)గా గుర్తించారు. కొత్తపల్లి -- భీమవరం రహదారిపై అతడిని వెంబడించిన దుండగులు అడ్డగించి పదునైన ఆయుధాలతో దాడి చేసి హత్య చేసినట్లు తెలిసింది.ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు భార్య తరపు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం తరలించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మట్టి కుండ ప్రయాణం



**బనగానపల్లె ఎప్రిల్ = 19 ప్రజాజ్యోతి** ధరణి గర్భాన నిద్రించిన మట్టినిఒక ఆశతో చేతబట్టిన కుమ్మరి...నీటితో తడిపి నిర్మలత్వం తెచ్చిమట్టి ముద్దకు సౌందర్యాన్నిచ్చి. పాదాలతోతొక్కి, క్షమించమని మొక్కి ప్రాణం పోసి శిల్పంగా మార్చుటకు సానబెట్టిన చక్రంపై సందడి చేశాడుమరో బ్రహ్మగా సృష్టిలో నిలిచాడు..చేతి వేళ్ల సున్నితమైన లాలించి పెంచుతున్నట్లుగా.. కళ్లముందు కదలికలతో ప్రాణం పోస్తూ రూపులేని మట్టికి ఒక రూపమిచ్చాడు.పచ్చి మట్టి కుండగా మారిందినిప్పుల కొలిమిలో తనువును కాల్చుకుంది నిబ్బరాన్ని నేర్చుకుంది..నేలపై పవిత్రమైన పాత్రగా నిలిచింది. దాహార్తిని తీర్చే అమృతభాండమైంది పండుగ పూట నైవేద్యాల నిలయమైంది..పుట్టుక నుండి చావు వరకు తోడై నిలిచి మట్టిలో ఐక్యమయ్యే వరకు వెన్నంటి ఉంది..రంగులు అద్దుకుని సింగారించుకుంది తానొక మట్టి ముక్కనన్న సంగతి మరిచి.. నిత్య నూతన శిల్ప సుందరిగా మనసు దోచే మధుర కూజా అయింది.. కానీ కాలం ఆగదు కదా!చిన్నపాటి దెబ్బకు ముక్కలై నేలరాలింది అప్పటిదాకా ఉన్న ఆకారం ఆవిరైపోయింది అహంకారం వీడి మళ్ళీ అమ్మ ఒడికి చేరుకుంది. మట్టి నుండి పుట్టి.. మట్టి కోసమే బ్రతికి..చివరికి మట్టిలోనే మౌనంగా ఒదిగిపోయింది! మట్టి తత్వాన్ని తెలుసుకొని మట్టిలోనే జన్మ ధన్యం చేసుకుంది..

# అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఏప్రిల్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ): ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం.** రహమతాబాద్ దర్గా ప్రాంగణం నందు ప్రఖ్యాత కంటి వైద్య ఆసుపత్రి వాసన్ ఐ కేర్ అనే జాతీయస్థాయి పేరు ప్రఖ్యాతలు కలిగిన సంస్థ వారి సహకారంతో, అత్యంత నైపుణ్యం కలిగిన వారి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో, ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు వందకు పైగా వ్యక్తులు హాజరై వారి సేవలను పొందడం జరిగినది. ఎక్కువ మందికి కంటి అద్దములు రాయడం జరిగినది. కొంతమంది వ్యక్తులకు కంటిలో శుక్లాలు ఉండడం వలన వారికి శస్త్ర చికిత్స అవసరమని తెలియజేసినారు. అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో వారిని వాసన్ ఐ కేర్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రత్యేక పరీక్షలు నిర్వహింపజేసి, శస్త్ర చికిత్స కొరకు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న ఉచిత సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి తరపున వాసన్ ఐ కేర్ డాక్టర్ రవికుమార్, పి ఆర్ ఓ రమేష్ మరియు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ నరేష్ మరియు అల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ హసన్ బేగ్ సంస్థ సభ్యులు షేక్ మహబూబ్ బాషా మరియు ఏ ఎస్ పేట హజరత్ నాయబ్ రసూల్ సాహెబ్ వారి దర్గా ఏ ఓ ఎస్.కె ఎండి హుస్సేన్, ఎస్ డి. కాలేషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేము హరిబాబు, వ్యాపారవేత్త రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం

= కోవెలకుంటలో 26వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు

= బిసి రాజారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 19 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలో ఈనెల 26వ తేదీ నుంచి జరిగే శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం వారు బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 26వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 26వ తేదీ రాత్రి కోట తిరుణాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, 29వ తేదీ పాండురంగ స్వామి వార్ల కల్యాణోత్సవం ఉంటుందన్నారు. మే 5వ తేదీ రథోత్సవం, 7వ తేదీ వసంతోత్సవంతో పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ.. పాండురంగ స్వామి దేవాలయం అత్యంత పురాతనమైనదని, ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందన్నారు. పాండురంగ స్వామి దేవాలయాన్ని టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు కరిమద్దెల మురళీకృష్ణ, శేఖర్. కొమ్ము రాజు నాగేంద్ర , సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దు

- 250 మంది రైతు సోదరులకు ఆగిపోయిన అన్నదాత సుఖీభవ
- నిధులను తెప్పించి ఇప్పించిన రైతు బాంధవుడు ఎమ్మెల్యే కూనరవికుమార్
- ఇనామ్ రైతులకు 34.84 లక్షలు రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే
- 18 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్స్, స్కూల్ ప్రహరీ గోడ ప్రారంభించిన కూన రవికుమార్



**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు వెంకయ్యపేట గ్రామంలో ఇనామ్ భూముల సమస్యలతో ఇంతకాలం ప్రభుత్వ పథకాలు అందుకోలేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఊరట లభించింది. ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చొరవతో, ప్రభుత్వంతో పోరాడి, ఇనామ్ భూముల రైతులకు "అన్నదాత సుఖీభవ" పథకం కింద నిధులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇనామ్ భూముల కారణంగా చాలా కాలంగా పథకం లబ్ధి పొందని రైతులకు న్యాయం చేయడం తమ బాధ్యతగా భావించి ప్రభుత్వం తో పోరాడి సమస్య పరిష్కరించామని తెలిపారు. మొత్తం 249 మంది రైతులకు రూ.34.84 లక్షలు మంజూరు చేసి వారి ఖాతాల్లో జమ చేయించినట్లు వెల్లడించారు. రైతన్నల కష్టాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని, ఏ రైతు కూడా నిరాశ చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇలాంటి సమస్యలు ఏ గ్రామంలో ఉన్న ఎక్కడైనా ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అన్నదాత సుఖీభవ నిధులు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు. తమ సమస్యను పరిష్కరించి ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మినేని సుజాత, జనసేన నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్, పిఎసిఎస్ అధ్యక్షురాలు సీమ్మ మాధవి, పట్టణ అధ్యక్షులు సంపతీరావు మురళి, డైరెక్టర్ తమ్మినేని శేఖర్, కోర్టు బార్ అధ్యక్షురాలు కనితి విజయలక్ష్మి, అన్నేపు భాస్కర్ రావు,స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డోనేకల్ గ్రామంలోని శ్రీ భోగలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న గుమ్మనూరు నారాయణస్వామి



గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి): 1059వ సంవత్సరంలో నిర్మితమైన డోనేకల్ గ్రామంలోని అతి పురాతన దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసి, శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, పార్వతి దేవి విగ్రహాలతో పాటు ధ్వజసహిత నూతన గోపుర శిఖర కలశ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. దేవాలయ సంప్రోక్షణ మహోత్సవానికి ఆహ్వానితులైన గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గతం లో ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు స్వీకరించారు

# భక్తిశ్రద్ధలతో పాతకొండపల్లిలో బాలవికాస్ వార్షికోత్సవం






**సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలుగా దేవాలయాలు**
**విద్యార్థుల ప్రదర్శనలు అద్భుతం**
**ధర్మ ప్రచారకుల ప్రశంసలు**

**ఎటపాక, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం రాయనపేట పంచాయతీ పరిధి లోని పాతకొండపల్లి గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో 'బాలవికాస్' వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత ఏడాది కాలంగా ఆలయాన్ని కేంద్రంగా చేసుకుని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేవలం పుస్తక పఠనమే కాకుండా సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి, గురుభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను చిన్నప్పటి నుంచే అలవరచడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భారతీయ పండుగల విశిష్టత, పురాణ గాథల విశ్లేషణ, వేమన శతకాలు, భగవద్గీత శ్లోకాల పఠనం వంటి అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను ప్రదర్శనల రూపంలో ఆవిష్కరించి గ్రామస్తులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారులు ఆలపించిన శ్లోకాలు, వేమన పద్యాలు, భక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు సభికుల కరతాళ ధ్వనుల మధ్య ఉత్సాహంగా సాగాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ సంస్కృతి ప్రముఖులు ఎర్ర నరసింహారావు, ధర్మ ప్రచారకుడు కరి చిన్న శ్రీనివాసరావు, ఎటపాక మండల మహిళా కన్వీనర్ గంధం జయమ్మ, వి.ఆర్.పురం మండల ధర్మ ప్రచారకుడు ముత్యాల శ్రీ రామకృష్ణయ్య, మాతాజీ పెనుపల్లి సావిత్రి, అర్చకులు కాటిపోయిన సారయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు పెనుపల్లి చలపతి పాల్గొన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు స్థానంలో ఐటి హబ్బు లేదా ఇతర కుటీర పరిశ్రమ స్థాపించాలని బిజెపి నాయకులు కలెక్టర్ కు వినతి



**గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం నందు 1956 సంవత్సరం ప్రారంభించిన స్పిన్నింగ్ 1992 వరకు నడపడం జరిగింది. ప్రత్యక్షంగా మరియు పరోక్షం గా ఎంతో మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించింది. కానీ అప్పట్లో కొన్ని స్వార్థ రాజకీయ నాయకుల వారి ప్రయోజనం లబ్ధి పొందాలని ప్రయత్నంలో 1992లో స్పిన్నింగ్ మిల్లను మూసి వేయడం జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎన్నో ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ యంత్రాంగం అధికా రులు మరియు ప్రజా ప్రతిని ధులు మారిన స్పిన్నింగ్ మిల్లు తలరాత మాత్రం మారడం లేదు.ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా లో భాగంగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడి, మన రాష్ట్రం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారా ధ్యంలో రాష్ట్ర అభివృద్ధి విషయంలో అనేక నూతన పరిశ్రమల స్థాపిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న తరు ణంలో గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు సొసైటీ సంబంధించిన అంశాన్ని జిల్లా కలెక్టర్ ఈ విషయంపై చొరవ చూపి రాష్ట్ర ప్రభుత్వానికి మిల్లు కి సంబంధిత విషయాన్ని సమాచారాన్ని అందించి స్పిన్నింగ్ మిల్లు స్థానంలో ఐటి హబ్బు లేదా ఇతర ప్రత్యేక మైన కుటీర వస్త్ర పరిశ్రమ లను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశా లను కల్పించేందుకు సహకరించ వలసిందిగా కోరుతూ, మిల్లు విషయంపై స్థానిక కూట మి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని సంప్రదించి వారి యొక్క సహకారంతో రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా మిల్లు అంశాన్ని తీసుకొని వెళ్లి దశాబ్దాల నుండి ఈ యొక్క స్పిన్నింగ్ మిల్లు సమస్యని పరిష్కార దిశగా బిజెపి పార్టీ తరఫున కృషి చేస్తామని తెలియజేస్తూ ఈ విషయంపై తమరి సహకారం కూడా కావాలని జిల్లా కలెక్టర్ కి బిజెపి జిల్లా నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుంజా నాగిరెడ్డి జీవితం

**ఆశయంకోసమే!..ఆశలకోసంకాదు!..**





**వి.ఆర్.పురం,ఏప్రిల్19(ప్రజాజ్యోతి,ప్రతినిధి)**ఆశయంకోసమే జీవితం. ఆశలు కోసంకాదని ప్రజాజీవితంలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం కుంజా నాగిరెడ్డి,సన్నాఫ్ కుంజా బోజ్జి,మూడుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో,శాసన సభ్యులుగా పనిచేశారు. కేరాఫ్ అడవి వెంకన్నగూడెం,అదే పంచాయతీలో కుంజా నాగిరెడ్డి, రెండు పర్యాయాలు సర్పంచ్ గా పనిచేశారు.కానీ వారసత్వంగా రెండెకరాల భూమి, రెండుజతల పశువులు ఆయన ఆస్తి.ఇది నమ్మశక్యంగా లేదని భావిస్తున్నారా ఇది 100%నిజం. సాదాసీదా జీవితమే ఆయన ఆస్తి.ఒక కమ్యూనిస్టు బిడ్డగా కల్మషంలేని మనిషిగా బ్యాంక్ బ్యాలన్స్ లేకుండా ఆదర్శ జీవితం గడుపుతున్న కమ్యూనిస్టు పార్టీ(సి.పి.ఎం)ముద్దుబిడ్డ మన కుంజా నాగిరెడ్డి,ఒక్కసారి శాసన సభ్యులుగా గెలిస్తే కోట్లాది రూపాయల ఆస్తులు పెద్ద,పెద్ద, రెస్టారెంట్లు,అపార్ట్ మెంట్స్, భూములు కొబ్బరితోటలు,పామ్ హౌస్ లు,సంపాదించే ఈ రోజుల్లో,కటిక నేలపై నిద్రిస్తూ,కాయకష్టంచేస్తూ ఆదర్శ జీవితం గడుపుతున్న ఏకైక కమ్యూనిస్టు కుంజా నాగిరెడ్డి అందరికీ ఆదర్శం.అతి సాధారణమైన ప్రభుత్వం ఇచ్చిన హౌసింగ్ ఇల్లు,కష్టంచేస్తేనే పూటగడిసెపరిస్థితి.అంటూ క్రమశిక్షణ కలిగిన శాసన సభ్యులు కుంజా బోజ్జి,కుమారుడిగా ఇలాంటి జీవితాన్నే అలవర్చుకు న్నారు. మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, పుచ్చలపల్లి సుందరయ్య,లనే ఆదర్శంగా తీసుకున్నానంటూ ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు.మా తండ్రిగారైన కుంజా బోజ్జి, శాసన సభ్యులుగా ఉన్నసమ యంలో అప్పటి తెలుగుదే శంపార్టీ అధినేతముఖ్యమంత్రి నం దమూరి రకరామారావు ఎమ్మెల్యే కుంజా బోజ్జి, జీవనశైలి ఆకర్షితుడై, ఇంటిస్థలం ఇస్తాన నిచెప్పినా సున్నితంగా తిరస్క రించిన గొప్పనేత మాతండ్రి కుంజా బోజ్జి,ని ఎంతోగర్వంగా చెప్పుకు న్నానని ఆయనమాటల్లో ఎంతో ఆత్మవిశ్వాసం,నిజాయితీ ఉంది.తిండికి లేకున్నా,గొప్ప కమ్యూనిస్టునేత అపారమైన ఆత్మవిశ్వాసం ఉంది. గొప్పమ నసాక్షిని కమ్యూనిస్టుపార్టీ ఇచ్చిందని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు.అతి సామాన్యమైనజీవితానికి ఇష్టపడతానని ఆయన మాటల్లో చెప్పలేనంత కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆత్మవిశ్వాసం కనిపించింది.ఇలాంటి నేతలు నూటికో కోటికో వక్కరుఉంటారు.

## రెండు సంవత్సరాలుగా చెల్లించని నీటి పంపని ట్యాంకర్ల బకాయిలు

**ఇక మేము నడపలేమంటూ చేతులెత్తేస్తున్న నీటి ట్యాంకర్ల యజమానులు**

**గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** గుంతకల్లు మున్సిపాలిటీ పట్టణ శివారు ప్రాంతాలకు పైప్ లైన్ లేని కారణంగా నీది ట్యాంకర్లతో ప్రజలకు త్రాగునీరు పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా పట్టణంలోని పైప్లైన్ల ద్వారా పంపిణీ కానీ ప్రాంతాలకు కూడా ట్యాంకర్ల ద్వారానే నీటిని పంపిణీ చేస్తున్నారు. గుంతకల్లు మున్సిపాలిటీకి చెందిన రెండు ట్యాంకర్లు ఉండగా, ఎనిమిది ట్యాంకర్లను కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ ట్యాంకర్లు ప్రతి రోజుకు 8 నుండి 10 ట్రిప్పులు ప్రజలకు నీటిని చేరవేస్తున్నాయి. నీటి ట్యాంకర్ల ద్వారా రోజుకు దాదాపు నూరు ట్యాంకర్లు ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు కాంట్రాక్టర్ కు రూ. 195 మరియు జిపిఎస్ కి 10 రూపాయలు చొప్పున ఒక ట్రిపుకు 205 రూపాయలు చెల్లిస్తున్నారు. గత 23 నెలలుగా కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడంతో నీటి పంపిణీ తమ వల్ల కాదని చేతులెత్తేస్తున్నారు. ఇటీవల కాలంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యత చేపట్టిన లక్ష్మీదేవి గతంలో ఎన్నడూ లేని విధంగా బకాయిలు వసూలు చేసి మునిసిపాలిటీకి కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చిం ది. కోట్లాది రూపాయలు మున్సి పాలిటీకి ఆదాయం వచ్చినప్పటికీ నీటి పంపిణీ ట్యాంకర్ల బకాయిలు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ట్యాంకర్ల యజమా నులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు టాంకర్లకు డీజిల్, డ్రైవర్లకు వేతనాలు చెల్లించడానికి అప్పుల పాలు అయ్యామని అయినప్పటికీ మున్సిపల్ అధికారులు తమ గోడు పట్టించుకోవడం లేదన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి పంపిణీ చేయడానికి వేలం పడుకున్న గుత్తేదారు ట్యాంకర్ యజమానులు పది ట్రిప్పులు తోలినప్పటికీ 8 లేదా తొమ్మిది ట్రిప్పులు మాత్రమే నమోదు నమోదు చేసి 400 దాకా నష్టం వాటిల్లే విధంగా చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ట్యాంకర్ యజమానుల సమస్యల పట్ల చొరవ చూపి బకాయిలు చెల్లించాలని ట్యాంకర్ల యజమానులు కోరుకుంటున్నారు. లేనిపక్షంలో నీటి పంపిణీని నిలిపివేస్తామని తెలిపారు.




## శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం

**= కోవెలకుంటలో 26వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు**
**= బిసి రాజారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు**



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 19 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలో ఈనెల 26వ తేదీ నుంచి జరిగే శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం వారు బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 26వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 26వ తేదీ రాత్రి కోట తిరుణాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, 29వ తేదీ పాండురంగ స్వామి వార్ల కల్యాణోత్సవం ఉంటుందన్నారు. మే 5వ తేదీ రథోత్సవం, 7వ తేదీ వసంతోత్సవంతో పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ.. పాండురంగ స్వామి దేవాలయం అత్యంత పురాతనమైనదని, ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందన్నారు. పాండురంగ స్వామి దేవాలయాన్ని టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు కరిమద్దెల మురళీకృష్ణ, శేఖర్. కొమ్ము రాజు నాగేంద్ర , సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## మహానంది మండలంలో యథేచ్ఛగా ఎర్ర మట్టి రవాణా..!



**మహానంది, ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** మండలంలో గత కొద్ది రోజుల నుండి బండి ఆత్మకూరు మండలం సరిహద్దుల నుండి ఎర్రమట్టి అక్రమంగా మహానంది మండలంలోకి ప్రవేశించి సొమ్ము చేసుకుంటున్న వైనం.. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికలోడులతో తెలుగంగ కాలువ మీదుగా తరలించడం వలన కాలువలు దెబ్బతింటున్నట్లు రైతులు వాపోతున్నారు. ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడంతో స్థానికులు ఒక సామాన్య వ్యక్తి తమ ఇంటి అవసరాల నిమిత్తం తోలుకోవాలి అనుకున్నట్లయితే అన్ని డిపార్ట్మెంట్ల ఏకమై ఓ సామాన్య వ్యక్తి మీద చూపించే జులుం అడ్డగోలుగా గ్రావెల్ ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోరు అని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఎర్ర మట్టి తరలింపు దారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భారీ విరాళం

**రూ.1,00,011/- విరాళం అందించిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్,యువనాయకుడు ఈబిజి రాజేంద్ర గౌడ్**



**హోళగుంద, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి న్యూస్** –మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్, యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ రూ.1,00,011/- (ఒక లక్ష పదకొండు రూపాయలు) విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఈబీజీ గోవింద్ గౌడ్, రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ....శ్రీ గోపాలకృష్ణ స్వామి గుడి నిర్మాణం అనేది మన అందరి భక్తి, బాధ్యతల ప్రతీక అని అన్నారు. గ్రామస్తులు అందరూ ఐక్యంగా ముందుకు వస్తే గుడి నిర్మాణం త్వరగా పూర్తి అవుతుంది అని పేర్కొన్నారు. అలాగే గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారి సేవా భావాన్ని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, పంపాపతి, ఎరిస్వామి,దిడ్డి మల్లయ్య,మోయిన్, రామంజీని,రంగ, జనసేన వెంకటేష్, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానాడు"కు స్థలాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి "మహానాడు" స్థలాన్ని ఈరోజు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ,తెలుగుదేశం పార్టీ జోనల్ కో – ఆర్డినేటర్ లు పెళ్ళకూరు శ్రీనివాసుల రెడ్డి ,దామచర్ల సత్య,విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తో కలిసి పరిశీలించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

# పిఠాపురంలో కలకలం: బేకరీ బిస్కెట్లలో పురుగులు

**కాకినాడ జిల్లా.. (ప్రజా జ్యోతి)**పిఠాపురం వెంకటేశ్వర థియేటర్ పక్కన ఉన్న రూత్ నీలిమ బేకరీలో విస్తుపోయే ఘటన వెలుగుచూసింది. ఒక కస్టమర్ కొనుగోలు చేసిన బిస్కెట్లలో పురుగులు రావడంతో, సదరు కస్టమర్ మరియు వారి బంధువులు బేకరీ ఎదుట తీవ్ర ఆందోళనకు దిగారు.సమాచారం అందుకున్న పిఠాపురం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆందోళనకారులతో మాట్లాడి, నిబంధనల ప్రకారం బేకరీపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కస్టమర్ కుటుంబ సభ్యులు శాంతించారు. పోలీసుల జోక్యంతో ప్రస్తుతానికి అక్కడ పరిస్థితి సర్దుమణిగింది.

# అనంతపురంలో సమాచార హక్కు చైతన్య వేదిక సమావేశం నగర అధ్యక్షుడిగా నగురూరు చంద్ర మహేష్ ఏకగ్రీవ ఎన్నిక




**అనంతపురం,ప్రజా జ్యోతి, ఏప్రిల్ 19:** అనంతపురం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో సమాచార హక్కు చైతన్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమాచార హక్కు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాయల్ కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అనంతపురం నగర అధ్యక్షుడిగా నగురూరు చంద్ర మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన నగర అధ్యక్షుడు నగురూరు చంద్ర మహేష్ మాట్లాడుతూ, అనంతపురం నగరంలోని 50 డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నగర సమస్యలపై ఎవరైనా సమాచార హక్కు చైతన్య వేదికను సంప్రదిస్తే, వారికి న్యాయ సలహాలు అందిస్తూ సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ వంతు సహకారం అందించి పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం దిశగా ఈ వేదిక పనిచేస్తుందని, ప్రజా సేవ చేయాలనే సంకల్పం ఉన్న వారు ఎవరైనా తమ సంస్థను సంప్రదించి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జి. నాగరాజు, భాస్కర్ రెడ్డి, సురేష్, టెంపుల్ చంద్రశేఖర్, రాఘవేంద్ర, రామసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# హోళగుంద జూనియర్ కళాశాల విద్యార్థుల ఘనత: జిల్లా టాపర్లకు ఘన సన్మానం



**హోళగుంద, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి న్యూస్ –** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టిడిపి సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి పిలుపునిచ్చారు.ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు శేషగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించి కళాశాలకు, గ్రామానికి పేరు తెచ్చిన విద్యార్థులను శాలువాలతో కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే అద్భుతాలు సాధించగలరని, నేటి విద్యార్థులే రేపటి దేశానికి దిక్సూచలని కొనియాడారు.విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్, సొసైటీ డైరెక్టర్ దుర్గయ్య, సీనియర్ నాయకులు మురళి,పంపపతి, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, గిరి, ఖాదర్, వలి బాషా,సలీం, షాలి మెహబూబ్ భాష, సుభాన్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థుల విజయ పరంపరను చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించిన చిన్నహ్యాట శేషగిరి చొరవపై సర్వత్రా ప్రశంసలు కురిపించారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

**సి.కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి**

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్**



వై.ఎస్.ఆర్ కడప జిల్లాలో మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు, డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి సూచనల మేరకు, సి.కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో అయ్యవారు రెడ్డి మెమోరియల్ నర్సింగ్ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**ముఖ్య సందేశాలు:**

మహిళల రక్షణ కోసం టెక్నాలజీ 'శక్తి యాప్' మరియు 112 అత్యవసర సేవలు మహిళలకు రక్షణగా పనిచేస్తున్నాయి నొక్కగానే పోలీసులకు అలర్ట్ వెళ్లి, తక్కువ సమయంలో సహాయం అందుతుంది ముఖ్య హెల్ప్‌లైన్ నంబర్లు 112 -- అత్యవసర సేవలు 1091 -- మహిళల హెల్ప్‌లైన్ 181 -- మహిళా సహాయం 1930 -- సైబర్ ఫ్రాడ్ హెల్ప్‌లైన్ ఈ నంబర్లు ప్రతి మహిళ దగ్గర ఉండాల్సిన రక్షణ సాధనాలు అని తెలిపారు.

**సైబర్ భద్రతపై హెచ్చరికలు:**

ఫేక్ లింకులు, మోసాలు పెరుగుతున్నాయి సోషల్ మీడియా వేధింపులపై అప్రమత్తంగా ఉండాలి "ప్రతి క్లిక్ ముందు ఆలోచించండి" అని సూచించారు

**స్వీయ రక్షణ:**

ప్రమాదాలను ముందుగానే గుర్తించడం స్వీయ రక్షణ పద్ధతులు నేర్చుకోవడం

**ముఖ్య సందేశం:**

"శక్తి యాప్ మీ మొబైల్‌లో ఉంటే... పోలీస్ రక్షణ మీ వెంటే ఉంటుంది" ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అధికారులు, కాలేజ్ స్టాఫ్ మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెట్టూరులో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేసిన కొత్తూరు ఎస్సై కె. వెంకటేష్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** కొత్తూరు మండలం మెట్టూరు గ్రామంలో ఎస్ఐ కె. వెంకటేష్ ఆధ్వర్యంలో రహదారి భద్రత, నేర నియంత్రణలో భాగంగా వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు ఆర్ సి లై సెన్స్ లేని వాహనాలను ఆపి, జరిమానాలు విధిస్తూ, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు.ఈ వాహనాల తనిఖీల్లో కొత్తూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల ముఖ్య ఉద్దేశాలు పత్రాల పరిశీలన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ,ఇన్సూరెన్స్ తనిఖీ.నిబంధనల అమలు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, త్రిబుల్ రైడింగ్ నిరోధించడం. నేర నియంత్రణ అక్రమ నగదు, మద్యం, గంజాయి రవాణాను అడ్డుకోవడం.మైనర్ డ్రైవింగ్ మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై చర్యలు.

# "ఎంపీ ఉదయ్ కృషికి ఫలితం

## కోకనాడ ఎక్స్‌ప్రెస్ డైలీ, సామర్లకోటకు స్టాప్ మంజూరు"





**(కాకినాడ జిల్లా) (ప్రజా జ్యోతి)** 2024 డిసెంబర్‌లోనే కాకినాడ ఎంపీ కు లేఖ రాసి, కోకనాడ ఎక్స్‌ప్రెస్‌ను డైలీగా నడపడంతో పాటు సామర్లకోట వద్ద స్టాప్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలుమార్లు వ్యక్తిగతంగా ఫాలోఅప్ చేస్తూ, ఇటీవలి బడ్జెట్ సమావేశాల సమయంలో రైల్వే మంత్రిని ప్రత్యేకంగా కోరారు.

**దీని ఫలితంగా :**

12776 (లింగంపల్లి కాకినాడ టౌన్): 21.04.2026 నుండి ప్రతిరోజు నడుస్తుంది 12775 (కాకినాడ టౌన్ లింగంపల్లి): 22.04.2026 నుండి ప్రతిరోజు నడుస్తుంది అదనంగా చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న సామర్లకోట వద్ద స్టాప్ కూడా మంజూరు చేయబడింది.ఈ రెండు దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించడంతో, కాకినాడ ప్రజానికం మరియు రైల్వే ప్రయాణికుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు.

# బీచ్‌పై ఎగిరిన టూరిజం

**పరామోటర్ సఫారి ప్రారంభం -- పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ**

**భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత -- ఎస్పీ ఉమామహేశ్వరరావు**



**బాపట్ల ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల మండలం రామాపురం బీచ్ వద్ద టూరిజానికి కొత్త ఊపు తీసుకొస్తూ పరామోటర్ ఎయిర్ సఫారి' సేవలను జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదివారం ప్రారంభించారు. విహంగ్ అడ్వెంచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, విహంగ్ అడ్వెంచర్స్ కెప్టెన్ సూర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి చొరవతో బాపట్ల, చీరాల సముద్ర తీర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ తరపున సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టామని పేర్కొన్నారు.సూర్యలంక నుండి పొట్టి సుబ్బయ్యపాలెం వరకు తీర ప్రాంతాల్లో యాత్రికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ, ఏటీవీ వాహనాలతో గస్తీ వంటి ఆధునిక విధానాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని వివరించారు.బాపట్ల జిల్లా తీర ప్రాంతాలకు స్థానికులతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో టూరిస్టులు వస్తున్న నేపథ్యంలో పండుగలు, సెలవు దినాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. టూరిజం అభివృద్ధిలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.అదేవిధంగా పరామోటర్, జెట్ స్కీ నిర్వాహకులతో కలిసి భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి యాత్రికులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

# కృష్ణార్జునఫౌండేషన్'ఆధ్వర్యంలో!..

**గడపగడపకు శివయ్యరెండో ఆధ్యాత్మిక వైభవోత్సవం!..**




**వి.ఆర్.పురం,ఏప్రిల్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)** కృష్ణార్జున ఫౌండేషన్, ఆధ్వర్యంలోగడ పగడ పకు శివయ్య,రెండో ఆధ్యాత్మిక వైభవోత్సవం కార్యక్రమం పోలవరం జిలా ్ల,వరరామ చంద్రపురం మండలం,వడ్డీగూడెం గ్రామంలో రంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఏలూరు శ్రీ శ్రీ చాముండేశ్వరి పీఠాధిపతి హిమాలయ శివస్వామీజీ,విచ్చేసి శివ లింగాభిషేకం చేసిప్రతి ఒక్కరికి రుద్రాక్ష ధారణ చేయడం జరిగింది.తదుపరి సనాతన ధర్మం గొప్పదనం గురించిచెప్పి ప్రతి ఒక్కరి చేతహిందూ ధర్మప్రతిజ్ఞ చేయించారు.తదుపరి ఈ కార్యక్రమం నిర్వహించిన కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జునం ‒వు'ని శివ స్వామిజీ అభినందించారు.మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందిభక్తులు పాల్గొన్నారు.గోపాలకృష్ణనాయుడు బాగులు శ్రీనివాస రావు,నోముల శ్రీనివాసరావు,గోళ్ల వెంకన్న, హరిబాబు,సత్యనారాయణ, ములకాల సాయి కృష్ణ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ .



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్. పాతపట్నం ఉత్కలాంధ్రుళ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో 51వ వార్షికోత్సవ నవరాత్రి యాత్ర మహోత్సవములు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కుటుంబ సభ్యులుతో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం జ్యోతి ప్రదీపన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టి.వాసుదేవరావు,ఆలయ సిబ్బంది,ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మినర్వా ప్రాంగణంలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల " గ్రాడ్యుయేషన్ డే "వేడుకలు మరియు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (ఏప్రిల్ 19)** యూకేజీ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రముఖ డాక్టర్ రవణ , మినర్వా చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ, మరియు మినర్వా ఫౌండర్ డివిఎస్ రాజు రమేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్, మెడల్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ముఖ్యఅతిథి డాక్టర్ రవణ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఇటువంటి కార్యక్రమాలు ఎంత అవసరమని మరియు చిన్నపిల్లలు ఈ కాలంలో మొబైల్ ఫోన్లకు బాగా అలవాటు పడ్డారని వాటికి దూరంగా ఉంచాలని విచ్చేసిన తల్లిదండ్రులకు తెలియజేశారు. మినర్వా ఫౌండర్ డివిఎస్ రాజు రమేష్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులకు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలని, చిన్నపిల్లల మధ్యలో తలెత్తే సందేహాలను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు చాలా ఓపికగా నివృత్తి చేయాలని అలా చేస్తే వారిలో నైపుణ్యాలను మెరుగుపడతాయని తెలియజేస్తూ వారి ప్రశ్నలకు విసుకు చెందకుండా వారి సందేహాలను నివృత్తి చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీహరి , వైస్ ప్రిన్సిపాల్ మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, బిందు, శిరీష, జలనీ, తేజ, చిన్నారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పాతపట్నంలో నూతన కోర్టు భవనం ప్రారంభం.

**జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా**



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కన ఆదివారం లో నూతన కోర్టు భవనాన్ని శ్రీకాకుళం జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ పాతపట్నంలో నూతన కోర్టు భవనం ప్రారంభించారు. ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వ కోర్టు భవనం శిథిలావస్థకు చేరడంతో దానిని నూతన భవనంగా నిర్మించేంతవరకు ఈ భవనంలో కోర్టు కార్యకలాపాలు నిర్వర్తించబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జ్ ఎం రోషిని, స్థానిక తహసిల్దార్ ఎన్ ప్రసాద్ రావు, పాతపట్నం సీఐ సన్యాసినాయుడు, పాతపట్నం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కోటా కృష్ణారావు, స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పిఠాపురం పవన్ కళ్యాణ్ కోలుకోవాలని గొల్లప్రోలు జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు అధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం

**పిఠాపురం కుక్కుటేశ్వర ఆలయంలో పవన్ కోరుకోవాలని తుమ్మల బాబు. ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు పెండం దొరబాబు ఓదిరి కిషోర్ అధ్వర్యంలో మృత్యుంజయ హోమం. ఆయుష్ హోమం కార్యక్రమం**







**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి.బోర శివా రెడ్డి.** పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకొని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ రోజు గొల్లప్రోలు టౌన్ పాత బస్టాండ్ వద్ద వెలసి ఉన్న శ్రీ విజయ దుర్గాదేవి ఆలయం, గొల్లప్రోలు మెయిన్ రోడ్డు రామాలయం ((విష్ణాలయం) లో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని గోత్రనామాలతో పూజలు నిర్వహించి కుంకుమ పూజ చేయించి కొబ్బరికాయలు కొట్టినారు.. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు టౌన్ జనసేన ఇంచార్జ్ మామిడాల సూరిబాబు బాసా చిట్టిబాబు జనసైనికులు గ్రామ పెద్దలు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం అనంతరం. పిఠాపురం పట్టణంలోని శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో మహా రుద్రాభిషేకం మరియు మృత్యుంజయ నామ జపం కార్యక్రమలో జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ శాస్త్రచికిత్స నుండి త్వరగా కోలుకోవాలని పిఠాపురం పాదగాయ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయంలో మృత్యుంజయ హోమం,ఆయుష్ హోమం, మహా సౌరా యాగంనిర్వహించిన పిఠాపురం పై మాన్ కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ శాస్త్ర చికిత్స నుండి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజల మధ్యలోకి వచ్చి సుపరిపాలన అందించాలని ఆకాంక్షిస్తూ పిఠాపురం పట్టణంలోని కుక్కుటేశ్వర స్వామి(పాదగయా )ఆలయంలో ప్రత్యేక ఆయుష్ హోమం, మృత్యుంజయ హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా, డీసీసీబీ చైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి బాబు మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు ఓదురి కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుక్కుటేశ్వర స్వామికి పంచామృతాలతో, రుద్రాభిషేకం పురుహతికా అమ్మవారి కి కుంకుమ మాభిషేకం నిర్వహించి అనంతరం ఆలయ మండపంలో గణపతి పూజతో మొదలు పెట్టి ఆయుష్ హోమం,మృత్యుంజయ హోమం, మహా సౌర యాగం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ మా ఆరాధ్య దైవం పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా ఆరోగ్యవంతులై తిరిగి ప్రజా సేవలో పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో సూపరిపాలన దిశగా మరింత దృఢమైన అడుగులు వేయాలని మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు ప్రతీకగా నిలిచిన పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి తిరిగి తన బాధ్యతలను శక్తివంతంగా నిర్వర్తిస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.ప్రజా సంక్షేమం, అవినీతి రహిత పాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్న పవన్ కళ్యాణ్ త్వరలోనే పూర్తిస్థాయిలో కోలుకుని ప్రజల మధ్యకు వచ్చి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయన త్వరితగతిన కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని , రాష్ట్ర ప్రజలందరి ఆకాంక్ష కూడా అదే అని అన్నారు.( పవన్ కళ్యాణ్ కి అట్టత్తుగా ఎందుకు ఇలా అయ్యారు )లిఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ శస్త్ర చికిత్స ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం ఉదయం తన అధికారులతో పాలనాపరమైన విషయాలపై చర్చిస్తున్న సందర్భంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొద్ది నెలలుగా ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. దీంతో ఆయన వ్యక్తిగత వైద్యుల సలహాతో శుక్రవారంనాటి అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలతోపాటు ఎం.ఆర్.ఐ. కూడా నిర్వహించారు. వాటిని పరిశీలించిన వైద్యులు శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని నిర్ణయించి, శస్త్రచికిత్స చేశారు. వారం నుంచి పది రోజులపాటు విశ్రాంతి తర్వాత ఆయన అధికారిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చని డాక్టర్లు తెలిపారు. అయితే దీర్ఘకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని, పూర్తి స్వస్థత చేకూరడానికి ఎక్కువ కాలం పడుతుందని డాక్టర్లు చెప్పారు. ఊపిరి పీల్చుకున్న జనసేన నాయకులు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జనసేన ఇన్చార్జ్ మామిడాల సూరిబాబు , బలిరెడ్డి గంగా బాబు బసా చిట్టిబాబు మొగలి వీరబాబు పేకేటి సుబ్రమణ్యం మొగిలి రాజా, అక్కిరెడ్డి శ్రీను దండు వీరబాబు, బెలిరెడ్డి నాని బాబు,వినుకొండ అమ్మాజీ, మేడిశెట్టి నాగమణి, కర్రెడ్ల సత్తిబాబు, కోలా వీరబాబు, పంది శ్రీను గొల్లప్రోలు జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి సమర్పించారు......

## ఈనెల 27వ తేదీ లోపు ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు చెల్లించాలి ప్రిన్సిపాల్ వివి శ్రీవల్లి..



**కంబదూరు, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** గత 15వ తేదీ బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అదేవిధంగా మార్కుల ఇంప్రూమెంట్ కొరకు ఈనెల 20వ తేదీ నుండి 27వ తేదీ లోపు పరీక్ష ఫీజులు రుసుము చెల్లించాలని కంబదూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వివి శ్రీవల్లి ఓ ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుండి జూన్ 4వ తేదీ వరకు జరుగుతాయన్నారు.

# చింతూరు డివిజన్ వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డాక్టర్ డి.దుర్గాప్రసాద్ నియామకం

### నెల్లిపాక పిహెచ్సి నుంచి పదోన్నతిపై వెళ్లిన వైద్యాధికారి

### ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తున్న సిబ్బంది

**ఎటపాక, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తనదైన ముద్ర వేసుకున్న డాక్టర్ డి.దుర్గాప్రసాద్‌కు కీలక బాధ్యతలు వరించాయి. పోలవరం జిల్లా చింతూరు డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ)గా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్, మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో విశేష కృషి చేశారు. ఆయన పనితీరును, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, చింతూరు ఏజెన్సీ పరిధిలోని వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. డాక్టర్ దుర్గాప్రసాద్ చింతూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓగా నియామకం కావడం పట్ల వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిబద్ధత కలిగిన అధికారిగా పేరున్న ఆయన నాయకత్వంలో చింతూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరింత



మెరుగ్గా పనిచేస్తాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన ఉన్నతాధికారులకు డాక్టర్ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడ జిల్లాలో ఇంటి దొంగతనాలు బైక్ చోరీలకు పాల్పడుతున్న దొంగతనాలు బైక్ చోరీలు పాల్పడుతున్నా ఐదుగురు నిందితులను అరెస్టు.

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ లో ఇంటి దొంగతనాలు బైక్ చోరీలు పాల్పడుతున్నా ఐదుగురిని నిందితులని అరెస్ట్ చేసిన పోలీసులు -10 కేసులను ఛేదించి 25.3 లక్షల విలువైన 117 గ్రాముల బంగారు, 629 గ్రాములు వెండి ఆభరణాలు, 1,95,000/- నగదు లక్షల విలువైన మోటార్ సైకిల్స్ రికవరీ గౌరవ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బింధు మాధవ్ , ఐపిఎస్ ఆదేశాల మేరకు, కాకినాడ ఏ ఎస్పీ శ్రీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఐపిఎస్ పర్యవేక్షణలో, పెద్దాపురం ఇంచార్జ్ డిఎస్పి శ్రీ కేవీవీ సత్యనారాయణ నేతృత్వంలో ఇంటి నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్, ఇద్దరు సీ.సీ.లు లను అదుపులోకి తీసుకున్న కాకినాడ జిల్లా పోలీసులు సీ సీ లు లను అదుపులోకి తీసుకోవడమైనది.మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్. మొత్తం 25,30,000/- రూపాయల విలువైన 117 గ్రాముల బంగారం , 629 గ్రాముల వెండి ఆభరణాలు, 1,95,000/- రూపాయలు సొమ్మును, మరియు 5,00,000 విలువైన 6 మోటార్ సైకిల్ లను రికవరీ చేసిన కాకినాడ జిల్లా పోలీసులు.కాకినాడ జిల్లాలో కాకినాడ టౌన్, కాకినాడ టౌన్, కాకినాడ రూరల్ కోరింగ, సామర్లకోట పోలీసు స్టేషన్ లలో ప్రాంతాలలో జరిగిన 10 కేసులను చేదించి ఐదుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసిన కాకినాడ జిల్లా పోలీసులు.

**అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు :**

రేకాడి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ఆంజనేయస్వామి గుడి దగ్గర ఏటిమొగ. (పాత నేరస్తుడు)

2. ఇద్దరు సీసీలు లను అదుపులోకి తీసుకున్నారు.

మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిలు

1. వనమాడి జానకి రామ్ అంజయ్య జె . రామరాపేట కాకినాడ.
2. రేఖా సతీష్ ,ఈశ్వరరావు సత్యవరం గ్రామం వద్దాది మాడుగుల మండలం
3. తోట శివ శంకర్ , గాటి సెంటర్, కాకినాడ. అబ్బుండింగ్ )

**ప్రజలకు విజ్ఞప్తి**

1. ఇంటి నుండి బయటకు వెళ్ళినపుడు తాళాలు బయటకు కనబడేలా వేసి ఉంచవద్దు.
2. ఇంటి తాళాలను కిటికీల వద్ద , షూ స్టాండ్ లలో దాచి ఉంచవద్దు.
3. ఇళ్ళకు ఇన్నర్ లాకింగ్ సిస్టం పెట్టుకోవలెను.
4. ల్ .హ.మ్.స్ ఉచిత పోలీసు సర్వీసును ఉపయోగించుకుని నేరాలు జరగకుండా చూసుకోవాలని తెలియజేస్తున్నాము.
5. విలువైన వస్తువులను లాకర్ లలో భద్రపరుచుకోవడం ఉత్తమం.
6. అవకాశం ఉన్నంత వరకు సి సి కెమెరాలను ఏర్పరుచుకోవడం చాలా ఉత్తమం.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా స్ .పి బిందు మాధవ్ మీడియాతో, పై ముద్దాయిలను పట్టుకొని రికవరీ చేయడంలో ప్రత్యేక కృషి చేసిన కాకినాడ జిల్లా సబ్-డివిజినల్ పోలీస్ ఆఫీసర్ దేవరాజ్ మనిష్ పాటిల్ ఐ .పి .స్ , స్బ్ డి .స్ .పి శ్రీ కేవీవీ సత్యనారాయణ, కాకినాడ సి .సి .స్ ఇన్స్పెక్టర్ శ్రీ వి కృష్ణ, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ చైతన్య, కాకినాడ టౌన్ సి శ్రీ నాగాదుర్గారావు కాకినాడ టౌన్ సి ఐ మ్. అప్పల నాయుడు, సామర్లకోట శ్రీ సి .ఐ ఏ . కృష్ణ భగవాన్ కోరింగ సత్యనారాయణ, కాకినాడ టౌన్ స్ స్వామి నాయుడు, కాకినాడ టౌన్ పి. బుజ్జిబాబు, మరియు క్రైమ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన భర్త

**భార్య కాపురానికి రాలేదని భార్యని చంపిన భర్త**



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడేకల్ గ్రామానికి చెందిన బోయ రామయ్య,( 40)భార్య నరసమ్మ (38)గత కొంత కాలంగా మనసుపొర్థాలతో వేరువేరుగా ఉంటున్న భార్యాభర్తలు పూర్తి వివరాల్లోకి వెళితే బోయ రామయ్య నరసమ్మ ల పెద్ద కూతురు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవానికి కావడంతో శనివారం కూతురు ప్రసవించడంతో కూతురును మనవరాలను చూడ్డానికి వచ్చిన బోయ నరసమ్మ, భార్య వచ్చిందని విషయం తెలుసుకున్న బోయ రామయ్య,ఎమ్మిగనూరు మార్కెట్ నందు కత్తి కొనుగోలు చేసి పథకం ప్రకారమే అప్పటికే మద్యం సేవించి ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ లో భార్య నరసమ్మతో గొడవపడి కాపురానికి ఎందుకు రావడం లేదని పదేపదే ప్రశ్నించి విషయం తర్వాత మాట్లాడదామని అంటున్న కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు వార్డు సమీపంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో చాతి మీద గొంతు మీద, విచక్షన రహితంగా పొడవడంతో అక్కడకు అక్కడే రక్తపు మడుగులో కూలిపోయింది ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందించినప్పటికీ కోలుకోక మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు నరసమ్మకు ఇద్దరు కూతుర్లు కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రూ. 40 వేల ఆర్థిక సహాయం అందజేత**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం లోలుగు గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త లొట్టి వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన జనసేన పార్టీ జిల్లా అధ్యాకులు పిసిని చంద్రమోహన్ ,నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ వారి కుటుంబసభ్యులను శనివారం నాడు పరామర్శించారు. స్తానిక జనసైనికుల సహకారంతో ఆ కుటుంబానికి 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్ లో అన్ని విధాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు పొన్నాడ బాలకృష్ణ , కొంచాడ సూర్య, లోలుగు సురేష్ ,కోరాడ రాజు , గార బాబూరావు , ఎల్ మనోజ్ ,బెల్లాన శివప్రసాద్ , ఆబోతుల దినేష్ , పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివస్తారు

**- పోలపోలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్**





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి వస్తారని ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ అన్నారు. అనారోగ్యం కారణంగా పవన్ కళ్యాణ్ కు శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో స్థానిక పాలపోలమ్మ తల్లి ఆలయంలో త్వరగా కోలుకోవాలని కోరుకొంటూ పార్టీ శ్రేణులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే ప్రజా నాయకుడు నేడు అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడటంతో రెండు రాష్ట్రాల ప్రజలే కాకుండా యావత్ దేశమంతటా అభిమానులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని ఆమదాలవలస లోనే కాకుండా అన్ని ప్రాంతాల్లో కూడా ఎంతో మంది ప్రార్థనలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ కు జరిగిన శస్త్ర చికిత్స విజయవంతమైందని ,అభిమానులు ఎవరూ ఆందోళన చెందవద్దునని తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షకుడైన పవన్ కళ్యాణ్ ను ఆ ధర్మమే రక్షిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శిర్లపు గణేష్ , గొద్దు కోటేశ్వర రావు,పొట్నూరు ప్రసాద్ ,హనుమంతు అనుష్ కుమార్ , గోండు రాము తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కి పెళ్లి పత్రిక అందించిన ఖాజా హుస్సేన్



**నందవరం ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ):** మండలపరిధిలో ని గంగవరం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు గూడూరు నూర్ భాష కుమారుడు ఖాజా హుస్సేన్ మంత్రి నారా లోకేష్ గారిని విజయవాడ ఉండవల్లి లోని నివాసంలో కలిసి తన వివాహానికి హాజరై ఆశీస్సులు అందించమని పెళ్లి పత్రికను అందించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారు ముందస్తు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# ఏఐటీయూసీ అనంతపురం జిల్లా 12వ ప్రతినిధుల మహాసభ విజయవంతం



**గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని బీరప్ప గుడి కళ్యాణమండపం లో ఏఐటీయూసీ అనంతపురం జిల్లా 12వ ప్రతినిధుల మహాసభ ప్రారంభం కు ముందు ఏఐటీయూసీ జెండా సీనియర్ నాయకులు రామాంజనేయులు ఎగరవే యడం జరిగింది. అనంతరం మరణించిన కార్మికులకు వీరమరణం పొందిన అందరికీ అమరవీరుల స్తూపం దగ్గర ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ప్రతినిధుల మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి ప్రారంభించడం జరిగింది. ప్రతినిధుల మహాస భకు అధ్యక్షత జిల్లా అధ్యక్షు డు ఎస్ రాజేష్ గౌడ్, ఈశ్వర య్య శోభ వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణ స్వామి, రాష్ట్ర కార్యదర్శి మునెప్ప పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ చెప్పినట్లు వింటూ కార్మికుల పుట్టగొడుతున్న చంద్రబాబునాయుడు, భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు పిలుపునివ్వడం జరిగింది. ఈనెల 26 తేదీ నుండి 29వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర మహాసభల ర్యాలీ బహిరంగ సభను భారీ సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని, కార్మిక చట్టాల అమలు చేయాలని, ప్రమాణ పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కూల్ స్వీపర్,వాచ్మెన్ల జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, 50 సంవత్సరాలు నిండిన మెడికల్ కార్మికులను తీసివేసే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర తక్షణమే ప్రవేశపెట్టాలని అంగన్వాడి ళా సమస్యల పరిష్కరించా లని, హమాలీలకు, ఆటో కార్మికులకు, భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలి. మధ్యాహ్నం భోజనం ఆయా స్వీపర్లకు వేతనాలు పెంచాలి. రాష్ట్రంలో కూటం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులకు అనేక హామీలు గుప్పించి తీర అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు పాచి పోయిన లడ్డులు గురించి మాట్లాడుతూ కలెక్షేపం చేస్తుంటారు. మంత్రులు టూర్లు మీద టూర్లు వేస్తూ ప్రజాధనాన్ని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుంటే వారు ఏ విధంగా బతకాలి వారి కుటుంబం ఏ విధంగా ముందుకెళ్లాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ఈ మహాసభలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు చిహ్నంగా కార్మికులందరూ సంసిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్లు జి. చిరంజీవి, సి రాజు, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు బి మహేష్, ఆటో యూనియ న్ జిల్లా అధ్యక్షుడు కృష్ణా నాయక్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.నరసయ్య, లారీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మెడికల్ యూనియ న్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ మనోహర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మధ్యా హ్న భోజనం ఆయా స్వీపర్ వాచ్మెన్ యూనియన్ ఎస్ ఎం భాష, అంగన్వాడీల నాయకు లు జ్యోతి లతా నాగేశ్వరమ్మ, కొత్తూరు హమాలి యూనియ న్ కార్యదర్శి నారాయణ, ఆర్టీసీ కార్గో నాయకులు శిక్షావలి, లిక్కర్ గోడౌన్ రాజేష్, గుంతకల్ మండల అధ్యక్షులు సురేష్, నాయకు లు శివకృష్ణ వేణుగోపాల్ ఎర్రప్ప నాగరాజు, లక్ష్మీదేవి, వన్నూర్ నర్సింలు తదితరులు పాల్గొనడం జరిగింది.


# పోయిన మొబైల్ తిరిగి మీ చేతుల్లోకి బాపట్ల ఎస్పీతో కొత్త నమ్మకం




**బాపట్ల ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో మొబైల్ రికవరీ కార్యక్రమం ఇప్పుడు ప్రజలకు నమ్మకంగా మారింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొబైల్ ఫోన్ల రికవరీలో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. గతంలో పోయిన మొబైల్ తిరిగి దొరకడం కష్టమనే భావన ఉండగా, ప్రస్తుతం పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక బృందాల సహాయంతో వేగంగా స్పందిస్తూ బాధితులకు ఫోన్లు తిరిగి అందిస్తున్నారు. ఇటీవల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 4వ విడత మొబైల్ రికవరీ పంపిణీ కార్యక్రమం ఈ మార్పుకు నిదర్శనంగా నిలిచింది. మార్చి నెలలో రికవరీ చేసిన 153 మొబైల్ ఫోన్లను ఎస్పీ స్వయంగా బాధితులకు అందజేయడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచారు. ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ.30.60 లక్షలు.ఎస్పీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా మొత్తం 959 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం విశేషం. వీటి విలువ దాదాపు రూ.1.91 కోట్లకు చేరుకుంది. ముఖ్యంగా రికవరీ శాతం 30% నుంచి 65%కు పెరగడం పోలీస్ శాఖ పనితీరును స్పష్టంగా చూపిస్తోంది.మొబైల్ ఫోన్ ప్రస్తుతం ప్రతి వ్యక్తి జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. బ్యాంకింగ్, విద్య, వ్యాపారం వంటి అనేక అవసరాలు ఫోన్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో, మొబైల్ పోగొట్టుకోవడం ప్రజలకు ఆందోళన కలిగించడం సహజమేనన్నారు. అందుకే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని, టెక్నికల్ టీమ్‌ల సహాయంతో ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ చేస్తున్నామని చెప్పారు.ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో ఉన్న ఫోన్లను కూడా గుర్తించి తిరిగి తెప్పించేలా పోలీస్ శాఖ సమన్వయం చేస్తోందని ఆయన వివరించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్, టెలికాం సంస్థల సహకారంతో ట్రాకింగ్ ప్రక్రియ వేగవంతమైందని తెలిపారు. అదే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సరైన ఆధారాలు లేకుండా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనకూడదని, మొబైల్ షాపులు, రిపేర్ సెంటర్లు కూడా చట్టపరమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఐ ఎం ఈ ఐ నంబర్ నమోదు, కొనుగోలు బిల్లులు భద్రపరచడం, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే పోలీసులకు తెలియజేయడం వంటి చర్యలు రికవరీ శాతాన్ని మరింత పెంచుతాయని చెప్పారు.మొబైల్ పోయినా తిరిగి దొరకదనే నిరాశను తొలగిస్తూ, పోలీసులు మీకు అండగా ఉన్నారు అనే నమ్మకాన్ని బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో కల్పిస్తోంది. ఎస్పీ ఉమామహేశ్వర్ నాయకత్వంలో కొనసాగుతున్న ఈ ప్రత్యేక చర్యలు, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలను ఇవ్వనున్నాయని స్పష్టమవుతోంది.

# ప్రాణాలతో ఆటలాడుతున్న డాక్టర్ చర్యలు తీసుకోకపోతే ప్రమాదం

**ప్రజా జ్యోతి జిల్లా** బ్యూరో అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో ప్రైవేట్ వైద్య సేవలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్దిరోజుల క్రితం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యక్తికి వైద్యులు అందించిన చికిత్స వికటించడంతో అతను ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరుకు తరలించగా, అక్కడి వైద్యులు అత్యవసర చికిత్స అందించి ప్రాణాలను కాపాడినట్టు సమాచారం. ఈ చికిత్స కోసం బాధితుడు దాదాపు రూ.13 లక్షలు ఖర్చు చేసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై బాధితులు జిల్లా వైద్య ఆరోగ్య అధికారులకు ఫిర్యాదు చేయడంతో, సంబంధిత ఆసుపత్రిని అధికారులు సీజ్ చేసినట్టు సమాచారం. అయితే, అదే ఆసుపత్రిని నడిపిన డాక్టర్ మళ్లీ పేరు మార్చి, అదే ప్రాంతంలో మరో పేరుతో ఆసుపత్రిని ప్రారంభించినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంతలో మరో ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. అదే వైద్యుని వద్ద చికిత్స పొందిన ఓ మహిళకు ఇచ్చిన ఇంజక్షన్ వికటించడంతో ఆమె పరిస్థితి విషమించి, అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చినట్టు తెలిసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం విషయంలో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలతో పామిడి పట్టణ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. "పేర్లు మారవచ్చు కానీ డాక్టర్ అదే కదా... ఇలాంటి వైద్యులు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు" అంటూ స్థానికులు మండిపడుతున్నారు. సీజ్ చేసిన ఆసుపత్రి మళ్లీ కొత్త పేరుతో కొనసాగుతున్నా అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యరంగంలో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే మరెంతమంది ప్రాణాలు ప్రమాదంలో పడతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత వైద్యునిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.




**ప్రజల డిమాండ్:**

సంబంధిత డాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి మళ్లీ ఆసుపత్రి నిర్వహణను నిలిపివేయాలి బాధితులకు న్యాయం చేయాలి ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన తనిఖీలు చేపట్టాలి.ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే... మరిన్ని ప్రాణాలు బలి కావడం ఖాయం అని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి కుమారుణీ వివాహా ఆహ్వాన పత్రికలు అందజేత



**ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కూడేరు ఎంపీపీ మళ్ళ నారాయణ రెడ్డి కుమారుడు మళ్ళ సాయి యస్వంత్ రెడ్డి (యు యస్ ఎ) వివాహ ఆహ్వాన పత్రికలు కూడేరు మండలం వ్యాప్తంగా ముమ్మురంగా సాగాయి. కూడేరు మండలం మరుట్ల 1 వ కాలనీ లో మరియు ఉదిరిపికొండ, శివరాం పేట గ్రామంలో వెడ్డింగ్ కార్డ్స్ పంపిణి జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ బై రెడ్డి రామచంద్రా రెడ్డి,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి అధ్యక్షులు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు, మరుట్ల 1 వ కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షులు దొడ్డప్ప,కూడేరు మండలం ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసులు, మురళి, నగేష్, ఉదిరిపికొండ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర,నరేష్,శివరాం పేట అలాభకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి పరిరక్షణలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర పోషిస్తుంది యువనేత అల్లూరి విక్రమాదిత్య

**ఆర్ఎస్ఎస్ సేవలు అభినందనీయం**



**తాళ్లపూడి, ఏప్రియల్19,ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) స్థాపించి వంద సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ్ తన శతాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంది ఈ ఉత్సవాలలో భాగంగా దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు మేధావులతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తుంది దీనిలో భాగంగా రాజమహేంద్రవరం మంజీర కన్వెన్షన్ హాల్ వద్ద ప్రతిష్ట వ్యక్తుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశానికి సేవ చేసే సంస్థగా నిలిచిందని దేశ సంస్కృతి పరిరక్షణలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పంచ పరివర్తన ద్వారా సమాజంలో మార్పు వస్తుందనిదేశమే ప్రథమం అనే ముఖ్య స్ఫూర్తితో సంఘ్ కార్యాచరణ కొనసాగడం చాలా అభినందనీయమని ప్రశంసించారు .కులం జాతి అడ్డగోడలను తొలగించి సామాజిక సామరస్యం కోసం సంఘ్ చేసే కృషి చాలా గొప్పదని పేర్కొంటూ సంఘ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విక్రమాదిత్యతో పాటు తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, తాళ్లపూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము, బొర్రా శ్రీరామ్ మూర్తి, అడ్డా మోహన్, మానవతా తాళ్లపూడి మండల అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, మరియు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ నరసింహరెడ్డి, అర్బన్ ఎస్సై చిరంజీవి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో బలిజ సేవా సంఘం అధ్యక్షుడు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మార్కెట్ సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్ర ప్రారంభత్సవానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ మున్సిపల్ కమీషనర్, వాకమల్ల నరసింహారెడ్డి, అర్బన్ ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభోత్సవం చేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించి, అక్కడికి వచ్చిన పాదాచారులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని స్వయంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కొంకుల రాంబాబు, లకిడి విజయ్ భాస్కర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న సన్నిధిలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు

**చందనోత్సవం పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రమణారావు**

**ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సిబ్బంది**

**వేద ఆశీర్వచనాలు అందజేసిన పండితులు**





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ న్యూ ఆర్ ఆర్ పేట 57 వ డివిజన్ లో శ్రీ సింహాద్రి అప్పన్న స్వామి వారి చందనోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోర్చనల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం బోని రామస్వామి తనయులు బోని నాని బోని దుర్గారావు బోని రమణ బోని సూరిబాబు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగులు మీరా బాడిత మహేష్ మచ్చా ఇమాన్యువల్ దువ్వాన రాజు కండుబోతు ఆదిబాబు భక్తులు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ నాడు, బాల్య వివాహాలను నివారించడానికి రెడ్స్ సంస్థ జిల్లా యంత్రాంగంతో కలిసి విజిలెన్స్ డేను పాటిస్తుంది

**రామాపురం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా, రామాపురంమండలం , లక్కిరెడ్డి పల్లె మండలం లో బాలల హక్కుల పరిరక్షణ మరియు బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సంస్థ, బాల్య వివాహాలను అరికట్టడానికి అక్షయ తృతీయ సందర్భంగా విజిలెన్స్ దినోత్సవాన్ని పాటించింది. బాల్య వివాహాల నివారణ అధికారులు (సి యం పీవో) మరియు ఆశా యూనిట్లు కూడా తమ మద్దతును అందించి, జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలను నివారించడానికి తమ నిబద్ధతను ప్రతిజ్ఞ చేశారు.రెడ్స్ సంస్థ జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు మరియు మత పెద్దలతో కలిసి, జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పాఠశాలలు, పంచాయతీలు మరియు గ్రామాలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థ జిల్లా వ్యాప్తంగా వేలాది మందితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించింది. అక్షయ తృతీయ మరియు వివిధ మతాలలో వివాహాల సీజన్ ప్రారంభం వంటి సున్నితమైన సందర్భాలలో, పరిపాలన మరియు ప్రభుత్వ సహకారంతో ఇది ప్రత్యేకంగా ప్రత్యేక నివారణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.రెడ్స్ సంస్థ అనేది 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' యొక్క భాగస్వామ్య సంస్థ. ఇది బాలల హక్కుల పరిరక్షణ మరియు ప్రోత్సాహం కోసం పనిచేస్తున్న 250కి పైగా ఎన్జీవోల దేశంలోనే అతిపెద్ద నెట్వర్క్ జిల్లాలో ఇప్పటివరకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారం సాధించిన విజయం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, రెడ్స్ సంస్థ డైరెక్టర్ అయిన సి భానుజ ఇలా అన్నారు "బాల్య వివాహం ఒక హేయమైన నేరం; అక్షయ తృతీయ వంటి పవిత్ర సందర్భం ముసుగులో గానీ, మరే ఇతర మతపరమైన ఆచారాల పేరుతో గానీ దీనిని ఏమాత్రం ఆమోదించలేము." పరిపాలన యంత్రాంగం మరియు పౌర సమాజ సంస్థల అప్రమత్తత కారణంగా, ఈ రోజున జరిగే బాల్య వివాహాల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల కనిపించింది; అయితే, ఈ ఆచారాన్ని పూర్తిగానిర్మూలించాల్సిన అవసరం ఉంది.కొన్ని సంవత్సరాల క్రితం వరకు, 'బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006' (పిసియంఏ) కింద బాల్య వివాహం ఒక శిక్షార్హమైన నేరమని ప్రజలకు కనీసం అవగాహన కూడా లేదని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వివాహాలలో ఏ రూపంలోనైనా పాలుపంచుకోవడం లేదా సేవలను అందించడం అనేది, గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్షకు, జరిమానాకు లేదా ఈ రెండింటికీ దారితీయవచ్చు. ఇందులో కేవలం పెళ్లి ఊరేగింపులో పాల్గొనేవారు మరియు వధువు కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా వంటవారు, అలంకరణ నిపుణులు, స్వీట్ల తయారీదారులు, పూల వ్యాపారులు, బాజామేళం వారు, కళ్యాణ మండపాల యజమానులు, చివరకు వివాహాన్ని జరిపించే పూజారులు మరియు మౌల్వీలు కూడా చేరతారు; వీరందరూ ఈ నేరంలో సహకరించినవారిగా పరిగణించబడతారు మరియు శిక్షలకు, జరిమానాలకు బాధ్యులవుతారు. అయితే, క్షేత్రస్థాయిలో చేపట్టిన విస్తృత అవగాహన కార్యక్రమాల కారణంగా, అవగాహన పెరిగింది మరియు జిల్లాలో పరిస్థితి మారింది. ప్రజలు ఇప్పుడు బాల్య వివాహాల గురించి తెలియజేస్తున్నారు, వాటిని నివారించడానికి యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటోంది. ఇది ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది, మరియు 2030 కంటే ముందే ఈ జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా మారాలనే లక్ష్యాన్ని సాధిస్తుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, 250కి పైగా భాగస్వాములతో కలిసి, దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అధికంగా ఉన్న 450కి పైగా జిల్లాల్లో ఈ నేరానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తోంది. ఈ నెట్వర్క్ ఇప్పటివరకు ఐదు లక్షలకు పైగా బాల్య వివాహాలను నివారించింది.ఇందులో రెడ్స్ ఎన్జీవో కోర్డినేటర్ శ్రీనివాసులు సార్, శివనాగమునెమ్మ సిఎస్ డబ్ల్యూ పాల్గొనడం జరిగింది.




# హాజరు పడాలంటే రంగు పడాల్సిందే

వీబీజీ రాంజీ ఉపాధి పనిలో విచిత్రాలు

12 వారాల డబ్బులు త్వరగా కూలీలలకు చెల్లించాలి

: సిపిఐ మండల కార్యదర్శి



**వేలేరుపాడు :ఏప్రిల్ 19వేలేరుపాడు :ప్రజాజ్యోతి** రిపోర్టర్ (శివరామ్) వీబీజీ రాంజీ పథకం లో భాగంగా హాజరుపడాలంటే కూలీలు నేలపై పడుకోవాల్సిందే..రంగులు కూడా మొఖాలకు వేయాల్సిందే మరికొందరు కూర్చోవలసిందే.. అప్పుడే ముఖం స్కాన్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. గ్రామాల్లో వీబీజీ రాంజీ ఉపాధి హామీ పనుల్లో కూలీల హాజరు నమోదు కోసం ముఖ చిత్రాన్ని స్కాన్ చేసే విధానం అమల్లోకి తీసుకురావడం తెలిసిందే. వేలేరుపాడు మండల కేంద్రంలో తాట్కూరుగొమ్ము గ్రామపంచాయతీ పరిధిలోని భూదేవి పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కూలీలు పూడిక తీత పనులకు వెళ్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన చలకోటి సత్యనారాయణ పనికి వెళ్లగా ముఖ చిత్రం స్కాన్ కాలేదు హాజరు కోసం నిలబడి ఫొటో తీయగా హాజరు నమోదు కావడం లేదు. దీంతో అతనికి ముఖానికి పౌడర్ రాయించి నేలపై పడుకోబెట్టి మరి కోణం మార్చి ఫొటో తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కూలీల గౌరవాన్ని దెబ్బతీసే విధానమని పలువురు అభిప్రాయపడుతున్నారు. సాంకేతిక సమస్యలున్న చోట్ల ప్రత్యామ్నాయ హాజరు విధానం అమలు చేయాలని కూలీలు కోరుతున్నారు. అలాగే గత 12 వారాలుగా పనిచేస్తున్నప్పటికీ ఒక వారం కూడా డబ్బులు వ్యక్తి గత ఖాతాల్లోకి జమ కాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు,ఈ సందర్భంగా వేలేరుపాడు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బాడీస, రాము మాట్లాడుతూ వేరే పనికి వెళ్లే వాళ్ళని మరీ ఇంటింటికి తిరిగి మీరు పనికి రాకపోతే మీ పేర్లు తొలగిస్తామని స్థానికంగా ఉన్నటువంటి మేట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు,కాబట్టి ప్రభుత్వం స్పందించి వెంటనే 12 వారాల డబ్బులు విడుదల చేసి వారి యొక్క ఖాతాల్లో జమ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఎల్లో మీడియా వక్రీకరణలు మానుకోవాలి

జడ్పీటీసి గుజ్జ విజయబాబు, ఎంపీపీ పాయం రంగమ్మ



**కూనవరం ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం లో నిర్వహించిన ఆర్ అండ్ ఆర్ సమావేశంలో జరిగిన విషయాలను కొందరు ఎల్లో మీడియా వక్రీకరించి ప్రచారం చేయడం దురదృష్టకరమని జడ్పీటిసి గుజ్జ విజయబాబు, ఎంపీపీ పాయం రంగమ్మ తీవ్రంగా స్పందించారు. నాలుగు మండలాల్లోని 32 గ్రామాలను మొదటి ప్రాధాన్యత గ్రామాలుగా గుర్తించడం తమ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని వారు తెలిపారు. ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి చొరవతో 4 మండలాల్లోని 32 గ్రామాలకు పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అనంతరం 45 కాంటూర్ పరిధిలో ఉన్న మిగతా గ్రామాలన్నింటికీ రాడార్ సర్వే చేయించినదీ తమ ప్రభుత్వమేనని చెప్పారు.ఇప్పుడున్న ప్రభుత్వం ఈ కార్యక్రమాలన్నీ తామే చేసినట్లు చెప్పుకోవడం సరైనది కాదని, సమావేశంలో ఇదే విషయాన్ని ప్రశ్నించామని తెలిపారు. దీనిని కొందరు ఎల్లో మీడియా వక్రీకరించి రాయడం తప్పని విమర్శించారు. ప్రతి నిర్వాసితుడికి నష్టపరిహారం అందేలా కృషి చేస్తున్నామని, ఎవరినీ కించపరచే ఉద్దేశం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు నిర్వాసితులకు మరింత ఎక్కువ పరిహారం అందించేందుకు ప్రయత్నించామని తెలిపారు. ఇంకా మిగిలిన గ్రామాలను కూడా ప్రాధాన్యత గ్రామాలుగా గుర్తించి పీడీఎఫ్‌లో చేర్చే విధంగా సర్వేలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికార పక్షానికి చెందిన సర్పంచ్ చేసిన పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ప్రజల తరఫున ప్రశ్నించడం తప్పు కాదని అన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడినప్పుడు వక్రీకరణలు చేయడం మానుకోవాలని మీడియాను హెచ్చరించారు. ప్రజల తరఫున ఎప్పటికీ నిలబడతామని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గాౖరపాటి వెంకటేశ్వరరావు, మడకం నాగరాణి, కొమ్మని అనంతలక్ష్మి పాల్గొన్నారు.

# గుమ్మరేగులలో గాయపడిన యువకుడికి అండగా వైసీపీ నేత ముదునూరి

జీవన్ కుమార్ కు రూ.10 వేలు ఆర్థిక సాయం

రాపర్తి రామకృష్ణ రూ.5వేలు ఆర్థిక సాయం

**కాకినాడజిల్లా ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం,రౌతులపూడి మండలం గుమ్మరేగుల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన దూలపల్లి జీవన్ కుమార్‌ను నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు పరామర్శించారు.జీవన్ కుమార్ ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారుఈ సందర్భంగా మురళీ రాజు రూ.10,000 ఆర్థిక సాయం అందజేయగా,గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాపర్తి రామకృష్ణ రూ.5,000 సహాయం చేశాడు.అవసర సమయంలో అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదల నాగేశ్వరరావు పెనుగొండ సత్యనారాయణ కొప్పిరెడ్డి రాజు,మాడుగుల శ్రీను,రాపర్తి దుర్గ,గాడి నూకరాజు,పప్పల సింహాచలం, కొంగుపూడి బొజ్జాలు బత్తుల సత్యనారాయణ,బత్తుల బాబ్జి,బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు, దోమలంక బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీకి ప్రతిష్టాత్మక పి ఆర్ ఎస్ ఐ అవార్డు.



**ముత్తుకూరు, ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి)** ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పి ఆర్ ఎస్ ఐ అవార్డును సాధించింది .పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ అందజేసే ప్రతిష్టాత్మక 'ఇన్ఫ్లుయెన్సర్ క్యాంపెయిన్స్ వచ్చినట్లు సీఈఓ జన్మే జయ మహా పాత్ర ఆదివారం తెలిపారు. ప్రభావవంతమైన ఇన్ఫ్లుయెన్సర్ ఆధారిత కమ్యూనికే షన్ కార్యక్రమాలను రూపకల్పన చేసి విజయవంతంగా అమలు చేసిన కంపెనీ కార్పొరేట్ రిలేషన్స్ విభాగం చేసిన విశిష్ట కృషిని గుర్తించినట్లు పేర్కొన్నారు. కంపెనీ తరఫున కార్పొరేట్ రిలేషన్స్ విభాగం మేనేజర్ రాజి రెడ్డి కేసిరెడ్డి అవార్డును అందుకున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 4వ టి జి పి ఆర్ కాన్ఫరెన్స్ మరియు నేషనల్ పి ఆర్ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథి విచ్చేసిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ మాట్లాడారు. ఈ అవార్డు ప్రాజెక్టుకు రావడం ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ టీమ్‌కు గర్వకారణం అన్నారు. కార్పొరేట్ రిలేషన్స్ బృందం మీడియా అనుసంధానాన్ని సృజనాత్మకంగా వినియోగించి సమాజంతో నిజాయితీ గల సంభాషణను నిర్మించగలిగిన తీరు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. పారదర్శక, ద్విముఖకమ్యూనికేషన్‌కు ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ కట్టుబాటును ముందుకు తీసుకెళ్లడంలో వారి వ్యూహాత్మక మరియు సృజనాత్మకతను అభినందిస్తున్నారు.

## రహదారిపై ధాన్యం ఆరబోస్తే చర్యలు.. ఎస్సై రాజారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్సై రాజారెడ్డి

**చాగలమర్రి , ఏప్రిల్ 19 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** రోడ్డు నిబంధనలు పాటించ కుండా రహదారిపై పండించిన ధాన్యం ఆరబోసి ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తూ, రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తే చర్యలు తప్పవని చాగలమర్రి ఎస్సై రాజారెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డుపై ఉన్న ధాన్యాన్ని తాకుతూ ప్రయాణించిన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటను ఆరబెట్టడానికి ప్రధాన రహదారులను, గ్రామాలకు వెళ్లే రోడ్లను ఉపయోగించడం ద్వారా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడమే కాక ప్రాణాంతకమైన ప్రమాదాలకు గురవుతున్నారు. గారికి అడ్డంగా ఉన్న ధాన్యాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి జారి పడుతున్నాయని తెలిపారు. రాత్రి సమయాల్లో రోడ్డుపై ఉన్న ఆరబెట్టిన ధాన్యం కనిపించకపోవడంతో తీవ్రంగా గాయపడుతున్నారన్నారు. ప్రజల రాకపోకలకు రహదారి ఏర్పాటు చేయగా కొంతమంది రైతులు పంట ధాన్యాన్ని ఆరబోయడానికి ఉపయోగించుకుంటున్నారని ఈ చర్య చట్టరీత్యా నేరమన్నారు. పంటను కల్లాలలో, ఖాళీ ప్రదేశాల్లో దులుపుకొని అరబోసుకోవాలే తప్ప రోడ్లపైకి రాకూడదన్నారు. ప్రజల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుసుకోవాలని తెలిపారు. నిబంధనలు పాటించని రైతులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## మాజీమంత్రితో మాదిరెడ్డి బ్రదర్స్



**వి.ఆర్.పురం,ఏప్రిల్19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**మాజీమంత్రి పేర్ని నాని ,మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని "రాప్తాడు" నియోజకవర్గ నుండి గెలిచి 2019నుండి2024 వరకు వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు. మచిలీపట్నం, పరిధిలోని "రాప్తాడు" నియోజకవర్గంలో ఒక కార్యక్రమంలో "మాదిరెడ్డి బ్రదర్స్" మాదిరెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)ప్రసాద్ బాబు, హాజరయ్యారు. ఆప్యాయంగా పలకరించుకున్నారు.కరచాలనం చేసుకున్నారు. కలిసి భోజనం చేశారు. సుమారు రెండేళ్ల తరువాత ఆనవ్వులు, ఆపలకరింపులు,సంతోషంగా సాగాయి.ఏది ఏమైనా.మాదిరెడ్డి బ్రదర్స్ రూటే సపరేట్!..

## కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో అనుమానితుడుగా ఉన్న వ్యక్తి మృతి



**బనగానపల్లె ఎప్రిల్ = 19 ప్రజాజ్యోతి ప్రతినిది** కొలిమిగుండ్ల మండలంలో స్థానిక ఉన్న పోలీస్ స్టేషన్లో బెలూం సింగవరం గ్రామానికి చెందిన, వెంకటసుబ్బయ్య (35) అనే వ్యక్తిని, శనివారం నాడు ట్రాక్టర్ చోరీ కేసులో అనుమానితుగా కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు తెల్లారేసరికి అనుమానితుడుగా ఉన్న వెంకటసుబ్బయ్య పోలీస్ స్టేషన్ లోనే మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న బంధువులు గ్రామస్తులు పోలీస్ స్టేషన్ దగ్గరికి చేరుకొని మృతుంది ఆత్మ హత్య కాదు హత్య అని పోలీస్ వారిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు ఈ సంఘటనపై ప్రజా సంఘాల ఆగ్రహం వ్యక్తం చేసి వెంకటసుబ్బయ్య మృతి పై సమగ్ర విచారణ జరపాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి దున్నూతల ఎల్లారెడ్డి

పదవీ విరమణ సన్మాన సభలో వక్తలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**42 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి దున్నూతల ఎల్లారెడ్డి అని బద్వేలు, గోపవరం మండల విద్యాశాఖ అధికారులు ఎస్.మల్లిక, ఎన్.చెన్నయ్యలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం బద్వేలులోని స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న దున్నూతల ఎల్లారెడ్డి పదవీ విరమణ సన్మాన సభ ఆ పాఠశాలలో పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్న మాదన విజయ కుమార్ అధ్యక్షతనశ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బద్వేలు, గోపవరం మండల విద్యాశాఖ అధికారులు ఎస్.మల్లిక, ఎం చెన్నై లు మాట్లాడుతూ వృత్తి పట్ల అంకిత భావం, సమయపాలన, క్రమశిక్షణ, ఓర్పుగా నేర్పుగా పనిచేసే వ్యక్తిత్వం ఎల్లారెడ్డి కే స్వంతమన్నారు. 42 సంవత్సరాలు విద్యా క్షేత్రంలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతోమందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎల్లారెడ్డి కే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతోమంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా, పాఠశాలల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఎల్లారెడ్డి పనిచేసిన ప్రతి చోట పాఠశాలలను ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల స్థాయి వరకు అభివృద్ధి పరచడంలో కీలక పాత్ర పోషించాడన్నారు. ప్రజలతో తత్స సంబంధాలు నెరుపుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం తన వంతు కృషి చేశాడన్నారు. నేటి ఉపాధ్యాయలోకం ఎల్లా రెడ్డి లాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకటసుబ్బారెడ్డి, ఎస్టీయూ జిల్లా నాయకులు ఎన్.వెంకటసుబ్బయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాలా శ్రీనివాసులరెడ్డి, ఆపస్ నాయకులు నంద కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దున్నూతల ఎల్లారెడ్డి పదవీ విరమణ ఉపాధ్యాయ లోకానికి తీరని లోటన్నారు. మృదు స్వభావిగా, స్నేహశీలిగా పేరుపొందిన ఎల్లారెడ్డి అజాతశత్రువుగా నిలిచాడన్నారు. తాను గతంలో పనిచేసిన లక్ష్మీపాలెంలోనూ, ప్రస్తుతం పని చేస్తున్న రాజుపాలెంలోనూ ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత స్థాయి పాఠశాలలుగా ఉన్నతీకరించడం లో ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఆయన పదవీ విరమణ అనంతరం కూడా సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, పిఆర్టియూ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు పి.గోపాల్ రెడ్డి, రాచాయపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.థామస్, టి.శివప్రసాద్, పి.వి.క్రిష్ణారెడ్డి, సత్యానంద రెడ్డి, సుభాష్ చంద్రా రెడ్డి, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, ఎస్.వి.సుబ్బరాజా, పి.చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఊరి బడిని కాపాడుకుందాం

ఊరి బడి లేకపోతే పేదలకు విద్య లేదు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజ ,జాబీర్ పిలుపు.



**ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** జమ్మలమడుగు పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజ ,జాబీర్ లు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జమ్మలమడుగు పట్టణంలోని యుటిఎఫ్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన "ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగార్జున రెడ్డి అధ్యక్షతన ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజ , జాబీర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదం లోకి నెడుతున్నారన్నారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం జీవో 117 ను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాన్ని అప్పటి ప్రతిపక్ష హోదాలో తప్పు పట్టిన కూటమి పెద్దలు, తాము అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ప్రగల్భాలు పలికారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం జీవో 117 ను పాక్షికంగా రద్దుచేసి, దాని స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం ఏ మార్పు లేదన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాల మేరకే ప్రభుత్వ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా పాలకులు నిర్వీర్య పరుస్తున్నారని వారు ఆరోపించారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం, వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ విద్యకు పాడె కట్టేందుకు ప్రయత్నిస్తున్నదని వారు తీవ్రంగా విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా ప్రభుత్వం చేసే కుట్ర అందులో భాగమేనన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పాలకుల విధానాల ఫలితంగా రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. పేదల పట్ల మక్కువ లేని పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తున్నదని అందులో భాగంగానే "ఊరిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ కార్యాచరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తం గా, జిల్లావ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి మాసం నుండే విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించమని, విద్యార్థుల తల్లిదండ్రుల చైతన్య పరచడంతో పాటు, మేధావుల, విద్యావేత్తల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఊరి బడిని కాపాడుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రేణులు ఊరి బడి కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జమ్మలమడుగు ప్రాంత యూటీఎఫ్ నాయకులు మురళీకృష ,ఓబులేసు రవిశంకర్, మహమ్మద్ రఫీ పవన్ కుమార్ మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ బిల్లును మహిళా బిల్లుతో కలిపి ప్రవేశపెట్టడం బిజెపి కుట్రలో భాగమే- సిపిఐ ఎంఎల్ లిబరేషన్




**గోపవరం ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** తమ స్వార్ధ రాజకీయాల కోసం, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసమే ఈ డీలిమిటేషన్ బిల్లు. జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ విమర్శ 2023 లో అన్ని పక్షాలతో ఆమోదం పొందిన మహిళా బిల్లును అమలు చేయకుండా ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లును మహిళా బిల్లుతోపాటు మోడీ ప్రభుత్వం తమ అధికారాన్ని సుస్థిరం మరియు రాజకీయ ప్రయోజనం పొందే కుట్రలో భాగమేనని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణం భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ, అమిత్ షాలు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని, దేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా ఈ బిల్లును తీసుకొచ్చారని, ఒకవైపు ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నందున లబ్ధి పొందే కుట్రలో భాగమే ఈ బిల్లు ప్రవేశపెట్టడమని వారు విమర్శించారు. 2023లోనే అన్ని పక్షాల ఆమోదం పొందిన మహిళా బిల్లును ఇప్పటివరకు ఎందుకు పార్లమెంటులో ప్రవేశపెట్టలేదని ఆయన ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలలో దాదాపు 78% సీట్లు పెరుగుతాయని కుటుంబ నియంత్రణ పూర్తిగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరిగే అవకాశం లేదని ఇది కేవలం బిజెపి తాను గెలిచే ఉత్తరాది రాష్ట్రాలలో తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం, తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఈ దుర్మార్గపు చర్య చేపట్టారని వారు ఘాటు విమర్శ చేశారు. డిలిమిటేషన్ ద్వారా పెరిగిన స్థానాలలో మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని బిజెపి చేస్తున్న వితండవాదాన్ని ఆయన ఖండించారు. దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు అన్యాయం చేయాలనే దురుద్దేశంతోనే మహిళా బిల్లును డిలిమిటేషన్ బిల్లుతో ముడిపెట్టి 131 వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి విపక్షాలు గట్టి బుద్ధి చెప్పాయని ఇకనైనా ఎన్డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డిలిమిటేషన్ వెళుతూ ముడి పెట్టకుండా నారి శక్తి బిల్లును అమలుపరిచి జనగణన, కులగనన తర్వాత సీట్లను సైతం పెంచి అన్ని రాష్ట్రాలకు పూర్తిస్థాయి న్యాయం చేయాలని హితవు పలికారు. నాణేనికి బొమ్మ బొరుసు లాగా రాష్ట్రంలో చంద్రబాబు జగన్ వ్యవహరిస్తున్నారని వీరిది ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాంటి దని ఇప్పటికైనా మహిళలను మోసగించకుండా బిల్లుల పేరుతో తప్పుదోవ పోకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 22వ తేదీన బుధవారం లిబరేషన్ పార్టీ 57వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో లిబరేషన్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు.కె జకరయ్య, బి అనిల్ .ఏరియా కమిటీ సభ్యులు రామరాజు .కే బాబు జయరామరాజు. విజయరావు చంద్రపాల్ .నారాయణ పట్టణ కమిటీ సభ్యులు రంతూ బాషా, గురప్ప దైవధీనం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు



**ఆళ్లగడ్డ (ప్రతినిధి) ప్రజాజ్యోతి న్యూస్ మార్చి19** ఆళ్లగడ్డ సబ్ డివిజన్లో నూతన డిఎస్పీగా శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. నెల్లూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేశారని ఆయన చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో నాటు సారా. మట్కా.పేకాట.గాంజా. క్రికెట్ బెట్టింగ్ ఇలాంటి వ్యసనాలకు ఎవరైనా అలవాటు పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా జైలుకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపినా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిని నేరుగా జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు

## అంతరించిపోతున్న పిచ్చుకల సమూహం దొరికేసింది



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 19 (టి అఖిల్ రిపోర్టర్ )** దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో అంతరించిపోతున్న పిచ్చుకలు అన్ని ఒక్కటయ్యి గింజలు తింటూ గుంపుగా ఆ ఇంటిని ఆశ్చర్యానికి గురిచేశాయి. అంతరించిపోతున్న ఈ పిచ్చుకలు ఎక్కడినుండో వచ్చి చివరికి కొండాపురం గ్రామంలో ఒక ఇంటి బయట గింజలు తింటూ ఆశ్చర్యానికి గురిచేసాయి. మానవ ఆవాసాలకు దగ్గరగా నివసించే చిన్న, చురుకైన పక్షులు. ఇవి గింజలు, చిన్న పురుగులను తింటాయి. పెరుగుతున్న పట్టణీకరణ, కాలుష్యం, సెల్ టవర్ల రేడియేషన్ వల్ల వీటి సంఖ్య వేగంగా తగ్గుతోంది. మార్చి 20న "ప్రపంచ పిచ్చుకల దినోత్సవం" నిర్వహిస్తారు. పూర్వం ఇళ్ల చూరులో, పెంకుటిళ్లలో గూళ్లు కట్టుకునేవి. ఇప్పుడు అపార్ట్మెంట్ కల్చర్ వల్ల గూళ్లు కట్టుకోవడానికి స్థలం దొరకక పిచ్చుకలు గ్రామాల వెంట తిరుగుతూ అప్పుడపుడు గ్రామాలల్లో ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. గింజలు, చిరుధాన్యాలు, చిన్న పురుగులు తింటూ మంచి మంచి ప్రదేశాల్లో వాలుకుంటూ జీవనం కొనసాగిస్తాయి. అలాగే మగ పిచ్చుకలు కూడా బొద్దుగా, నలుపు-తెలుపు గోధుమ రంగులో ఉంటే, ఆడ పిచ్చుకలు బూడిద-గోధుమ రంగులో ఉంటాయి. కాలుష్యం, సెల్ టవర్ల రేడియేషన్, ఆహారం దొరక్కపోవడం వల్ల పచ్చదనం తగ్గడం. వేసవిలో చిన్న పాత్రలలో నీళ్లు, గింజలు పెట్టడం ద్వారా వీటిని కాపాడుకోవచ్చు.పిచ్చుకలపై "పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం" అనే సామెత ప్రసిద్ధి. చిన్న ప్రాణి అయినా, పర్యావరణ సమతుల్యతలో పిచ్చుక పాత్ర చాలా ముఖ్యమైనది.

## పంచెకట్టు వేడుకలో పాల్గొని బాబును ఆశీర్వదించిన యువ నాయకులు



**తాళ్లపూడి, ఏప్రియల్19,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంఅన్నదేవరపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తొండెపు భరత్ కుమారుడు పంచెకట్టు వేడుకను అనంతపల్లిలో కుటుంబ సభ్యులు, నాయకులు ,బంధువులుసమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు టిడిపి యువనేతలు అల్లూరి విక్రమాదిత్య, ఎస్ రాజీవ్ కృష్ణ హాజరై బాబు ను దీవించి ఆశీస్సులను అందించారు.ఈ వేడుకకు రాజకీయ నాయకులంతా ఒక చోటకి చేరడంతో రాజకీయ సందడి నెలకొంది . ఈ కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామ చంద్రమూర్తి, మాజీ ఎంపిటిసి పెదపాటి కృష్ణమోహన్, చాగల్లు జడ్పిటిసి గారపాటి శ్రీనివాస్,కూచిపూడి లక్ష్మణరావు, చెవ్వూరి రాము, ఇంజరపు అబ్బులు, వెలుగుబంటి రఘు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం



**ప్రజా జ్యోతి** జిల్లా బ్యూరో సుబ్బు పామిడి 19/4/2026 పామిడి వాసవి కళ్యాణ మండపంలో (అమ్మవారి శాల) లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రఖ్యాత్ డెంటల్ (దంత) వైద్యశాల సౌజన్యం లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 92 మందికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు టూత్ బ్రష్ లు టూత్ పేస్టులు పంపిణీ చేయడం జరిగింది. ప్రఖ్యాత దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ అభిషేక్, డాక్టర్ మెయిన్ మోబిన్ , దంత సమస్యల చిగుళ్ల సమస్యల దంతవ్యాధుల నివారణ చర్యలు జాగ్రత్త చర్యలు తెలియజేశారు. ఈ దంత వైద్య శిబిరం నందు క్లబ్ అధ్యక్షుడు , ఒ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు క్లబ్ అధ్యక్షుడు .కే రఘువీర్ రావ్ ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు కోశాధికారి డి షేక్షావలి క్లబ్ చైర్ పర్సన్స్ డాక్టర్ మురళీకృష్ణ డాక్టర్ శాంతి ప్రియ ,జయరాం రావు క్లబ్ డైరెక్టర్స్ ఎం నాగరాజు పట్రా నరేష్ పట్రా రాకేష్ అమర్నాథ్ రెడ్డి , ప్రఖ్యాత డెంటల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు

# వాల్మీకి రామాయణం పై బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం తగదు

శ్రీరాముడిని ఉత్తరం నుండి దక్షిణానికి వలస వచ్చిన కూలీగా చిత్రీకరించడం మహాపాపం

మహా ఇతిహాసం గొప్పతనం పై సినీనటుడు ప్రకాష్ రాజ్ కు సరైన అవగాహన లేదు

వాల్మీకి రామాయణం ఒక సాధారణ కావ్యం కాదు.. భారతదేశ నైతిక విలువలకు ,సమాజ నిర్మాణానికి పునాది

ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రముఖులు మరింత బాధ్యతతో వ్యవహరించాలి

గొప్ప గ్రంథాలపై వాక్యాలు చేసే ముందు సరైన అధ్యయనం,అవగాహన అవసరం

తప్పుదోవ పట్టించే వాక్యాలు భావోద్వేగాలను దెబ్బతీస్తాయి

మాజీ వైస్ చాన్సలర్ ,ప్రొఫెసర్ హనుమంతు లజపతి రాయ్



**విజయనగరం , ప్రజాజ్యోతి న్యూస్:** వాల్మీకి రామాయణంపై ప్రసిద్ధ సినీ నటుడు ప్రకాష్ రాజ్ చేసిన అవమానకరమైన, వాస్తవాలకు విరుద్ధమైన వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ వైస్ చాన్సలర్ ,ప్రస్తుత వాల్మీకి రామాయణం పరిశోధనా కేంద్రం డైరెక్టర్ ,ప్రొఫెసర్ హనుమంతు లజపతి రాయ్ మండిపడ్డారు. సినీనటుడు ప్రకాష్ రాజ్ చేసిన వాక్యాలను ఖండిస్తూ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.శ్రీరాముడిని "ఉత్తరం నుండి దక్షిణానికి వలస వచ్చిన కూలీ"గా చిత్రీకరించడం ఆయనకు ఈ మహా ఇతిహాసం యొక్క ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నాగరికత పరమైన గొప్పతనం పై సరైన అవగాహన లేదని స్పష్టం చేస్తోందన్నారు.వాల్మీకి రామాయణం ఒక సాధారణ కావ్యం మాత్రమే కాదని , ఇది భారతదేశ నైతిక విలువలకు, కుటుంబ వ్యవస్థకు, సమాజ నిర్మాణానికి పునాది అని తెలిపారు. శ్రీరాముడి జీవితం ద్వారా ప్రతిఫలించిన ధర్మం, న్యాయం, పాలనా విలువలు సమస్త మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.భారతీయ కుటుంబ వ్యవస్థ , దాని నైతిక విలువలు, సంప్రదాయాలు, సంస్కృతి , సామాజిక ఐక్యత న్యాయం, సంక్షేమం ఆధారంగా ఉన్న ప్రజా విధానాలు భారత రాజ్యాంగంలోని మౌలిక హక్కుల ఆత్మ ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు ప్రజల మధ్య విభేదాలను రగిలించే ప్రమాదం ఉందని, జాతీయ ఐక్యతను దెబ్బతీస్తాయన్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రముఖులు ఇలాంటి విషయాలలో మరింత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఇలాంటి గొప్ప గ్రంథాలపై వ్యాఖ్యలు చేసే ముందు సరైన అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు భావోద్వేగాలను దెబ్బతీసేంత మాత్రమే కాకుండా, సత్యాన్ని కూడా వక్రీకరిస్తాయన్నారు.ప్రకాశ్ రాజ్ ఒక ప్రముఖ నటుడిగా తన ప్రభావాన్ని సమాజానికి మేలుచేసే విధంగా ఉపయోగించాలన్నారు.విభేదాలను పెంచే వ్యాఖ్యలకు బదులు, రామాయణంలోని సత్యం, త్యాగం, కర్తవ్యబోధ, ధర్మం వంటి శాశ్వత విలువలను ప్రచారం చేయాలన్నారు. ఆయన వ్యాఖ్యల వల్ల కలిగిన నష్టాన్ని సరిదిద్దడానికి, రామాయణంలోని మహత్తర విలువలను ప్రతిబింబించే ఒక సార్థక కళాఖండం (సినిమా/నాటకం) రూపొందించడం ఉత్తమ మార్గమని హితువు పలికారు. భారతీయ సంస్కృతి పరిరక్షణ, జాతీయ ఐక్యత , మన సాంప్రదాయ వారసత్వానికి గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# గుడాల శ్రీలత రాంబాబు,విజయలక్ష్మి వెంకటరత్నంలకు జై భీమ్ యూత్ సభ్యులు ఘన సన్మానం

అంబేద్కర్ సాక్షిగా పౌర సేవలకు ఘన సత్కారం

స్వర్గీయ గుడాల చిట్టిబాబు సేవలు స్మరించుకున్న పలువురు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి ఎస్సీ పేటలోని అంబేద్కర్ భవనం వద్ద జగపతినగరం,ప్రత్తిపాడు తాజా మాజీ సర్పంచులు గుడాల శ్రీలత రాంబాబు,గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం తమ ఐదేళ్ల ప్రజా పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అట్టహాసంగా పౌర సన్మానం నిర్వహించారు.ముందుగా ముఖ్య అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి,పారదర్శక పరిపాలనలో ఈ ఇద్దరు సర్పంచ్‌లు చూపిన కృషిని కొనియాడారు.ప్రజల సమస్యలను తమవిగా భావించి పని చేసిన నాయకత్వం అరుదు అని కొనియాడారు.ముఖ్యంగా తాగునీరు రోడ్లు, పారిశుధ్యం,మౌలిక వసతులు వంటి కీలక అంశాల్లో సాధించిన పురోగతిని విశేషంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా సభకి విచ్చేసిన ప్రతి ఒక్కరూ స్వర్గీయ గుడాల చిట్టిబాబు సేవలు స్మరించుకున్నారు.భవిష్యత్తులో వారు మరెన్నో పదవులు అధిరోహించాలని వక్తలు ఆకాంక్షించారు. రాంబాబు వెంకటరత్నంలు తమ తండ్రి స్వర్గీయ గుడాల చిట్టిబాబు మార్గంలో నడుస్తూ ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేసారన్నారు.సన్మానితులు మాట్లాడుతూ "అంబేద్కర్ చూపిన మార్గంలోనే ప్రజాసేవ కొనసాగించాం.ప్రజల నమ్మకం సహకారమే మా బలం" అని తెలిపారు.భవిష్యత్తులో కూడా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌లకు శాలువాలు, పూలమాలలతో ఘన సత్కారం చేశారు.అలాగే ఎస్సీ పేట పెద్దలు మాజీ ఎంపీపీ మూరా సహదేవుడు,బంగారు సింహాచలంలను కూడా జై భీమ్ యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చదరం చంటిబాబు,తూము కుమార్,కుర్ల చినబాబు,గౌతు చినబాబు, కాళ్ళ వెంకటేష్,ప్రత్తిపాడు మాజీ సర్పంచ్ మూరా ప్రసాద్,శేరు కృష్ణ,మూరా సత్తిబాబు,పురం హరీష్,సాదే ఏసుబాబు,కట్టు నానిబాబు,విక్రమ్,సురేష్,జై భీమ్ యూత్ సభ్యులు, జగపతినగరం, ప్రత్తిపాడు గ్రామ పంచాయతీల తాజా మాజీ వార్డు సభ్యులు,అధిక సంఖ్యలో ప్రజలు హాజరై పౌర సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోవా తరహాలో బాపట్ల బీచ్‌లు.. అడ్వెంచర్ టూరిజానికి శ్రీకారం

చీరాల తీరంలో జెట్ స్కై విహంగ్ అడ్వెంచర్స్ ప్రారంభం

టూరిజంతో ఉపాధి అవకాశాలు పెంపు లక్ష్యం



**బాపట్ల ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బాపట్ల జిల్లా ఇంచార్జి మంత్రి, గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం చీరాల మండలం అక్కయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామాపురం పాండురంగ బీచ్ వద్ద డైవ్ చీరాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జెట్ స్కీ రైడ్స్, విహంగ్ అడ్వెంచర్స్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్య, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, బాపట్ల పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టూరిజం రంగం ద్వారా భారీ పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనుమతులను వేగవంతం చేస్తున్నారని చెప్పారు.సముద్ర తీర ప్రాంతాల్లో టూరిస్టుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికులు టూరిస్టులతో స్నేహపూర్వకంగా మెలగడం ద్వారా మరింత మంది సందర్శకులు ఆకర్షితులవుతారని, దాంతో రిసార్ట్లు, వ్యాపారాలు, ఆదాయం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని బాపట్ల టూరిజం అభివృద్ధిలో కీలక ఘట్టంగా అభివర్ణించారు. సముద్ర తీర ప్రాంతంలో అడ్వెంచర్ టూరిజానికి విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో అడ్వెంచర్ టూరిజం కమిటీ ఏర్పాటు చేసి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు.సూర్యలంక నుంచి చీరాల వరకు బీచ్‌లను గోవా తరహాలో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ తీర ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. డైవ్ చీరాల కార్యక్రమం ద్వారా అడ్వెంచర్ టూరిజం కొత్త ఊపును అందుకుంటోందన్నారు.ఈ సందర్భంగా జెట్ స్కీ సంస్థ అధినేత రాజ్ కుమార్, విహంగ్ అడ్వెంచర్స్ అధినేత సూర్యలకు మంత్రి ఎంఓయూ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాత్తూరు ప్రచార బాధ్యతలు ఏలూరికి

## తమిళనాడులో ఎన్డీఏ జోరు



**పర్చూరు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. సాత్తూరు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును నియమించారు.ఈ మేరకు సాత్తూరు పరిధిలో ఎన్నికల నిర్వహణ, స్థానిక నాయకత్వంతో సమన్వయం, ప్రచార వ్యూహాల అమలు వంటి బాధ్యతలను ఏలూరి చేపట్టనున్నారు. ఎన్డీఏ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఆయనతో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రచారంలో భాగస్వామ్యం కానున్నారు.ఇదిలా ఉండగా, సీఎం చంద్రబాబు నాయుడు రేపు అమరావతి నుంచి కోయంబత్తూరు బయలుదేరి, అనంతరం సాత్తూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సభలో ఆయన ప్రసంగించి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు కోరనున్నారు.తమిళనాడులో కూడా ఎన్డీఏ బలోపేతానికి ప్రాధాన్యతనిస్తూ, అనుభవజ్ఞులైన నాయకులను ఇన్‌చార్జ్‌లుగా నియమించడం ద్వారా ప్రచారాన్ని సమర్థవంతంగా నడిపించాలనే వ్యూహంతో పార్టీ ముందుకు సాగుతోంది.

## ప్రవేట్ విద్యాసంస్థల యజమానులు ఉపాధ్యాయులపై చేస్తున్న వేధింపులు ఆపాలని : డివైఎఫ్ఐ డిమాండ్



**గోపవరం ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోనీ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి,డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్. డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్లను అడ్మిషన్ల పేర్లతో ఉదయం 6 నుంచి ఇంటింటికి తిప్పుతూన కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అలానే ప్రవేట్ ఉపాధ్యాయులపై వేధింపులు గురి చేస్తున్నారని అడ్మిషన్లు పేరుతో ఒత్తిడి తీసుకొస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్ తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ప్రైవేట్ ఉపాధ్యాయులను బానిసలుగా చూస్తూ వేధిస్తున్నారని అన్నారు, ముఖ్యంగా అడ్మిషన్లు పేర్లతో టార్గెట్లు ఇచ్చి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, వేసవికాలంలో 50 డిగ్రీల ఎండలో ఇంటింటికి వెళ్లి అడ్మిషన్ల కోసం తిప్పుతున్నారని అన్నారు, ఒకవైపు ప్రభుత్వం ఒంటి పూట బడి నిర్వహిస్తూ ఉంటే అవేవీ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు వర్తించవా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు మధ్యాహ్నం నుండి క్లాస్ నిర్వహిస్తూ టీచర్లను తప్పకుండా రావాలని అనడం చాలా దారుణమని అన్నారు, అడ్మిషన్ చేయలేము అని చెబితే బలవంతంగా రావాలని చెబుతూ రాకుంటే మాత్రం జీతం కట్ చేస్తామని. వచ్చే విద్యా సంవత్సరంలో ఉద్యోగం నుండి తొలగిస్తామని అలాగే ఇంక్రిమెంట్లు ఇవ్వమని బెదిరిస్తూ మానసిక క్షోభ కు గురి చేస్తున్నారని అన్నారు,ప్రైవేటు ఉపాధ్యాయులను వేధించడం సరికాదని ప్రైవేట్ యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ యాజమాన్యం మీద కేసు నమోదు చేయాలని లేకుంటే డివైఎఫ్ఐ బద్వేల్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్** మైలవరం మైలవరం మండలం కారమలవారిపల్లి క్రాస్ రోడ్డులో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో!..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలవరంజిల్లా శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తోమనపోలవరం జిల్లా రంపచోడవరంనియోజకవర్గం శాసన సభ్యురాలు మిర్యాల శిరీషాదేవి, మర్యాదపూర్వకంగా కలిసి కొద్దిసేపు మాట్లాడారు.రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధి చెందాలని భద్రాద్రి శ్రీసీతారాముల ఆశీస్సులు రెండుతెలుగు రాష్ట్రాలపై ఉండాలని ఆకాంక్షించారు.

# దళిత హక్కుల పోరాటం కోసం దళితులందరం ఏకమవుతున్నాం జాగ్రత్త : సిపిఐ



**గోపవరం ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాలుగో మహాసభలు బద్వేలు పట్టణంలోని గౌతమ్ కళాశాల ఆవరణంలో నిర్వహించడం జరిగింది మొదటగా బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు ఆర్ సి ఎం చర్చి నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం గౌతమ్ జూనియర్ కళాశాల ఆవరణంలో బహిరంగ సభ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు .ఆయన మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట సమితి సామాజిక న్యాయం సమ సమాజమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని ఆ ధ్యేయంతోనే సమితి నిర్మాణం జరిగిందని .ఈనాడు భారతదేశంలో కానీ ఆంధ్ర రాష్ట్రంలో కానీ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని ముఖ్యంగా దళిత సమాజాన్ని ఒక ప్రణాళిక ప్రకారం మళ్లీ బానిసలుగా మార్చి వారి చెప్పు చేతుల్లో పెట్టుకోవాలననే దుర్మార్గపు ఆలోచనలతో పాలకులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రాజ్యాంగాన్ని అనుసరించకుండా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ లాంటి మతోన్మాద మనువాద భావాజాలంతో ఈ దేశాన్ని మత దేశంగా మార్చాలనే కుట్ర జరుగుతున్నదని .నైతికతకు నీళ్లు వదిలి మతవిద్వేశంతో కులవైషమ్యంతో మనుషుల మధ్య అనైక్యత సృష్టిస్తున్నారని దీన్ని తిప్పి కొట్టకపోతే భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతుందని అన్నారు భారతదేశాన్ని ఏలుతున్న ప్రధానమంత్రి భారతదేశం వెలిగిపోతోంది అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు ఎక్కడ భారతదేశం వెలుగుతుందో మాకైతే అర్థం కాని పరిస్థితి మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగిసే ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ బీహార్ లాంటి రాష్ట్రాలలో దళిత సమాజంపై దాడులకు పాల్పడి హింసించి ప్రాణాలు తీస్తుంటే నిలువునా ఇండ్లను కాల్చివేస్తుంటే ఇంటిని కూల్చి వేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు పేద ప్రజల శ్రమను దోచుకుంటున్న కార్పొరేటు పెద్దలకు గద్దలకు ఊడిగం చేసుకుంటూ బ్యాంకులకు ఎగనామం పెట్టి లక్షల కోట్లు దోచుకునే దొంగలకు వత్తాసు పలుకుతూ దేశంలోని ప్రభుత్వ సెక్టార్ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తూ ఈ దేశాన్ని ఆదానీ అంబానీ ఆస్తి పెంపకానికి వనరుగా మార్చిన మోడీ గారు ఎక్కడ పేదవారికి న్యాయం చేశారని నిలదీశారు దేశం అల్లకల్లోలం అవుతుంటే పేద ప్రజలు ఆకలి అంటరానితనంతో దుర్భరమైన జీవితాలను గడుపుతుంటే ఏనాడైనా వారిపై కన్నెత్తి చూసిన పాపన పోలేదన్నారు భారతదేశం సాక్షిగా ఈ భారతదేశానికి ప్రతిష్టాత్మకమైనటు వంటి రాష్ట్రపతి పదవిని అవమానం చేసినటువంటి వ్యక్తి మోడీకాక ఇంకెవరు. మతోన్మాదులు హిందూ మతం పేరుతో తినే తిండి మీద కట్టే బట్ట మీద వేషం భాష నడక నడవడిక ఆహారపు అలవాట్లు పై ఆంక్షలు సంకెళ్లు విధించి దుర్మార్గంగా దళితుల ఇండ్లలో దూరి వారిని చిన్నచిన్న కారణాలకే వారిపై దాడులు చేసి చంపుతుంటే ఈ మేకింగ్ ఇండియా మాయగాడు ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు మహిళా బిల్లుపై రాజకీయ లబ్ధి పొందాలనుకుని డీ లిమిటేషన్ ను దాంట్లో చేర్చి దక్షణ భారతదేశానికి తీవ్ర మోసం చేయాలన్న ఆయన కుట్రను పార్లమెంటు సాక్షిగా భగ్నం చేయడం ప్రజా విజయంగా అభివర్ణించారు నిజంగా నైతిక విలువలు ఉంటే ప్రధాని తక్షణమే రాజీనామా చేయాలని కోరారు .బూటకపు మాటలతో కాలం వెలబుచ్చుతూ ప్రశ్నించే వారిని కవులను కళాకారులను అభ్యుదయ వాదులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ అర్బన్ నక్సలైట్లంటూ అసత్య విషప్రచారాలతో దేశాన్ని సర్వనాశనం చేసింది ఎవరో త్వరలోనే ప్రజలు తేల్చుతారని అన్నారు పార్లమెంట్లో ఈ భారతదేశానికి హోంమినిస్టర్ గా వ్యవహరిస్తున్న అమిత్ షా నిండు సభలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు ఇలాంటి అహంకార పూరిత భావజాలాన్ని ప్రజలు తిప్పికొడతారని వారికి ప్రజలు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తారని హెచ్చరించారు కోటి ఉద్యోగాలు అన్నావు నిరుద్యోగ భృతి అన్నావు నల్లధనాన్ని బయటకు తెస్తాను అన్నావు ఎక్కడ తెచ్చావు ఎవరికీ ఇచ్చావు జవాబు చెప్పాల్సిన అవసరం మోడీది అని అన్నారు .రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారంటు డబ్బాలు కొట్టుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చారని ఆయన సూటిగా ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ పేపర్లలో తాటికాయ అంత అక్షరాలతో రాయించుకుంటూ .పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి లేనేలేదని ఆయన వాపోయారు నిజంగా ఈ దేశంలో ఈ రాష్ట్రంలో మీకు చిత్తశు ద్ధి ఉంటే దళితులపై జరిగే అన్యాయాలను దళితులపై జరిగే దాడులను ఏమాత్రం అరికట్టారో చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు అటు జగన్మోహన్ రెడ్డి ఇటు నారా చంద్రబాబునాయుడు పదవిలో ఉన్నంతకాలం దళితులపై జరిగే దాష్టీకాలు కొంచమైనా తగ్గినాయా అని ఒకసారి మీరు ఆత్మ విమర్శ చేసుకోవాల్సినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు . ఓ దళిత సమాజమా దళిత బిడ్డలారా సామాజిక విప్లవమే ధ్యేయంగా సామాజిక న్యాయం కోసం దళిత హక్కుల పోరాట సమితి అహర్నిశలు పోరాటం చేస్తోంది ఇప్పుడుదళితులు ఏకమవ్వాల్సి నటువంటి అవసరం ఉన్నది ప్రస్తుత పరిస్థితులలో చెల్లాచెదురుగా పడి ఉంటే మనం బ్రతకడం కూడా కష్టమయ్యే పరిస్థితి దాపురిస్తుంది. కడప జిల్లాకు సంబంధించి ఈరోజు నుండి దళితులపై ఏ దాడులు జరిగినా దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడినా మహిళల మాన ప్రాణాలకు ముప్పు వాటిల్లిన దళిత హక్కుల పోరాట సమితి చూస్తూ ఊరుకోదని ఈ దాడులకు పాల్పడే దుర్మార్గుల కు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తుందని తెలియజేశారు ఎంతటి వాడినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని దళిత హక్కుల పోరాట సమితి దళితులుగా పిలవబడుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలకు అండగా నిలుస్తుందని వారి వెంట పోరాటాలకు సిద్ధమవుతుందనితెలియజేశారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కానగల మునేయ మాట్లాడుతూ మన హక్కుల కోసం మనం నిరంతరం పోరాడితేనే తప్ప మన హక్కులు సాధ్యం కావని ఆ హక్కులకై మనం పోరాటం చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని ఏ ప్రభుత్వం వచ్చినా మనకు రావాల్సినటువంటి హక్కుల విషయంలోనూ అలాగే సంక్షేమ విషయంలోనూ సరైన పద్ధతుల లో పోవడం లేదని అందుకు అనుగుణంగా వాటిని రాబట్టుకునేందుకు వాటిని సాధించుకునేందుకు మనం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాల ఓబయ్య. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు పడిగే వెంకటరమణ. కమలాపురం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నాగేశ్వరరావు. బద్వేలు నియోజకవర్గ దళిత హక్కులపోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు పెంచలయ్య. ప్రసాదు సిపిఐ మండల కార్యదర్శులు ప్రసాదు. జాకోబు. సునీలు .పొంగూరు నాగరాజు. మహిళా సంఘం నాయకురాలు విజయమ్మ విజయ కుమారి. కృప సామాజిక చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పునగాని చంద్రశేఖర్. సీనియర్ దళిత నాయకులు మరియు ఉపాధ్యాయులు నాగ దాసరి చెన్నరాయుడు. ముస్లిం నాయకు లు హాసన్. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇరుపక శ్రీనివాస్ వర్మ వెంకటయ్య. దప్పు సుధాకర్ కార్యక ర్తలు సుబ్బారెడ్డి వెంకటేశు. సుధాకర్ డి హెచ్ పియస్ .జమ్మల మడుగు నియోగ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపూ..జగిత్యాల సభవైపే



**జగిత్యాల :** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండున్నరేళ్లలో ఏ ఒక్క వాగ్దానాన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. పైగా అన్ని వర్గాలనూ మభ్యపె డుతున్నది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీ నాయకులకు చేదు అనుభవం కూడా ఎదురవుతున్నది. మరోవైపు పార్టీలోనూ సీనియర్లను కాదని ఫిరాయింపు దారులకు ప్రాధాన్యం ఇస్తుండడంపైనా అసహనం కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లోనే మాజీమంత్రి, సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, పార్టీ ఫిరాయింపుదారులకు అందలం ఎక్కిస్తూ కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన నాయకులు, కార్యకర్తలను చిన్నచూపు చూడడాన్ని నిరసిస్తూ ఇటీవలే కాంగ్రెస్‌ను వీడడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాం శమైంది. తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్ రెడ్డి సమ్మతిని తెలియజేశారు. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమరశంఖం పూరిస్తూ, జీవన్‌రెడ్డిని తమతో కలుపుకొని కాంగ్రెస్‌పై యుద్ధం చేసేందుకు ఈ నెల 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని వారం క్రితమే నిర్ణయించగా, అప్పటి నుంచే అందరి చూపూ సభపైనే నెలకొన్నది.

### కేసీఆర్ ప్రసంగంపైనే ఆసక్తి

జగిత్యాల జిల్లాలోని 20 మండలాల పరిధిలోని గులాబీ శ్రేణులు పల్లెలు, పట్నాల్లోని గడప గడపకూ కలియదిరుగుతూ, సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, విజయవంతం చేయాలని కోరుతున్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, మళ్లీ పోరాటం చేస్తేనే తెచ్చుకున్న తెలంగాణలో తిరిగి బాగుపడుతామని, అందుకు కేసీఆర్ జగిత్యాల సభతోనే నాంది పడుతుందని పేర్కొంటున్నారు. కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళ సంఘాలు, రైతుసంఘాలతో గులాబీ శ్రేణులు సమావేశాలు నిర్వహించి సభను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుం టున్నారు. ఇక జగిత్యాల జైత్రయాత్ర బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఉన్నారు.

దాదాపు ఏడాది తర్వాత కేసీఆర్ సభలో పాల్గొనేందుకు వస్తుండడం, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని నేపథ్యంలో కేసీఆర్ ప్రసంగం ఎలా ఉంటుంది? సమస్యలను ఆయన ఏవిధంగా అడ్రస్ చేయనున్నారు? అనే విషయాలపై చర్చిస్తున్నారు. పదునైన ప్రసంగం, ఘాటైన పదజాలం, అచ్చతెలంగాణ జాన తనం కలగలిపి సాగే కేసీఆర్ ప్రసంగాన్ని మరోసారి వినేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. రైతు భరోసా మూడు సార్లు అందకపోవడం, రైతు బీమా సైతం సందిగ్ధంలో పడడం, రైతుకూలీలకు ప్రభుత్వ సాయం ఇప్పటి వరకు కార్యరూపం దాల్చకపోవడం, నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఉద్యోగాల ప్రకటన లేకపోవడం, జాబ్ క్యాలెండర్ ప్రకటన చేయకపోవడంతో ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారు. ఇక రేషన్‌కార్డుల తొలగింపు, కరెంట్ కోతలు తదితర అంశాలపై సైతం ప్రజలు కోపాన్ని ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పెన్షనర్లకు ఇప్పటి వరకు వారి జీపీఎఫ్ ఇతర బెనిఫిట్స్ లేకపోవడం, అనారోగ్యానికి వైద్యం చేయించుకునే స్థితి సైతం లేకపోవడంతో వారు సైతం ప్రభుత్వంపై పట్టరాని కోపంతో ఉన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు జగిత్యాల సభకు తరలివచ్చేందుకు రెడీ అవుతున్నారు. కుల సంఘాలు, విద్యార్థులు, పీఆర్సీ నుంచి మొదలు కొని ఎలాంటి ప్రయో జనాల అమలుకు నోచుకోని ప్రభుత్వ ఉద్యోగులు సభపై ఆసక్తి చూపుతున్నారు. రేవంత్‌రెడ్డిని నమ్మిమోసపోయామని వారంతా వాపోతున్నారు. కేసీఆర్ జగిత్యాల సభలో తమ సమస్యలను అడ్రస్ చేస్తే వాటికి పరిష్కారం లభించే అవకాశం ఉందని, ఒకవేళ పరిష్కారం లభించకపోయినా, భవిష్యత్‌లో కేసీఆర్ సర్కార్ వచ్చాకైనా తమకు ప్రయోజనం కలుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### జీవన్‌రెడ్డి చేరికపైనా

సీనియర్ నాయకుడు, మాజీమంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతుండడంపై ప్రజల్లోనూ, విశ్లేషకుల్లోను ఉత్సుకత నెలకొంది. రైతు నాయకుడిగా, నిజాయితీ పరుడైన రాజకీయవేత్తగా జీవన్‌రెడ్డి పేరు సంపాదించారు. ఉమ్మడి కరీంనగర్‌తో పాటు, ఉత్తర తెలంగాణలో కీలక నాయకుడిగా ఉన్నారు. ప్రజాసంబంధాలు కలిగిన అనుభవజ్ఞుడైన నాయకుడు బీఆర్ఎస్‌లో చేరుతుండడం, అటు బీఆర్ఎస్‌కు, ఇటు జీవన్‌రెడ్డికి ఇద్దరికి కలిసి వస్తుందన్న చర్చ నడుస్తున్నది. జీవన్‌రెడ్డికి సైతం జగిత్యాల జిల్లాతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, అనుచరులు ఉండడంతో వారు సైతం తమ పరిధిలో సమావేశాలు నిర్వహించుకొని సభను విజయవంతం చేసే దిశగా పనిచేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకున్నా జగిత్యాల సభ ముచ్చటనే వినిపిస్తుండడం విశేషం. ఒకవైపు బీఆర్ఎస్ శ్రేణులు, మరో వైపు జీవన్‌రెడ్డి అనుచరులు, రైతులు, కార్మికులు, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు సభపై ఆసక్తిచూపుతున్న నేపథ్యంలో 'జైత్రయాత్ర' జన ప్రభంజనాన్ని సృష్టించే పరిస్థితులు కనిపిస్తున్నాయన్న వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

### గులాబీమయం

జగిత్యాల జిల్లా కేంద్రం గులాబీమయమైంది. మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఈ నెల 20న బీఆర్ఎస్‌లో చేరుతున్న నేపథ్యంలో జిల్లాకేంద్రంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఎటు చూసినా గులాబీ శ్రేణులతో సందడి కనిపిస్తున్నది. జిల్లా కేంద్రంలోని ప్రతీ రోడ్డులో పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎటు చూసినా కేసీఆర్, కేటీఆర్, జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, విద్యాసాగర్‌రావు, దావ వసంత, కార్యకర్తలు, నాయకుల ఫొటోలతో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు కనివిందు చేస్తున్నాయి.

## దొమ్మరనంద్యాల గ్రామంలో హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు



**ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్** మైలవరం మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామంలోని హిస్టరీ షీటెడ్ వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ప్రవర్తన, కదలికలపై అవగాహన కల్పించారు. ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనకుండా సజ్జనంగా జీవించాలని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి

నారా చంద్రబాబు నాయుడు 76.వ పుట్టిన రోజు శుభాకాంక్షలు



**నంద్యాల ఎప్రిల్ = 19 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 76 వ పుట్టినరోజు శుభాకాంక్షలు నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం లోని కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ నివాసి, ప్రస్తుత జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ నెంబరు భోధనం. బాల నాగన్న తెలిపారు ఈ సందర్భంగా కోవెలకుంట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాలు వయసులో ఉండి కూడా 25 ఏళ్లు ఉన్నట్లుగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని, చంద్రబాబు నాయుడు గారికి నిండుగా ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయుష్షను ప్రసాదించమని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు భోధనం. బాలనాగన్న కోరారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలోనే అగ్రగామిగా రాష్ట్రంగా దిద్దడమే ఆయన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని అందుకు ఆయన వెనుక ఉన్నటువంటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారైతే నేమి, నారా లోకేష్ గౌరవ మంత్రివర్యులు అయితేనేమి, అదేవిధంగా మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు నంద్యాల జిల్లా బనగానపల్లె శాసనసభ్యులు అయినా శ్రీ గౌరవనీయులు పెద్దలు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి అయితే నేమి ఇలా చెప్పుకుంటూ పోతే మోస్ట్ వాంటెడ్ పవర్ ఫుల్ మంత్రులను ఒక డిసిప్లేన్ లో పెట్టి ఒక వ్యూహాత్మకంగా పాలనను కొనసాగిస్తున్న ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన పురస్కరించుకొని ఆయనకు ఆయుష్ మరియు ఆరోగ్యం, మనస్పూర్తిగా కోరుకుంటున్నాను

## కేసీఆర్ బయటకు వస్తుండు అంటే వణికిపోతున్నారు : మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ జగిత్యాల సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళుతూ మార్గమధ్యలో కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 20 వ తేదీన జగిత్యాలలో కేసీఆర్ సభ ఘనంగా జరుగుతదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదు.. ప్రజల్లోకి రావడలేదని పదేపదే ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. కేసీఆర్ బయటకు వస్తుండు అంటే వణికిపోతున్నారు . కేసీఆర్ జగిత్యాల సభ రోజే రైతు బంధు నిధులు విడుదల చేయడం, మేడిగడ్డ రిజర్వాయర్ సందర్శన ఎందుకు..? అని ప్రశ్నించారు. పదేండ్ల కేసీఆర్ పాలన దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. రైతులకు పంట పెట్టుబడి క్రింద ఎకరానికి రూ.10 వేలు చొప్పున రైతుబంధు సాయం అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఆడబిడ్డ పెండ్లికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు కేసీఆర్ ప్రభుత్వం అందించింది. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకొని పని చేసింది కేసీఆర్ ప్రభుత్వం. కేసీఆర్ అప్పులు చేశారని విమర్శించే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 3.50 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ వంటి రిజర్వాయర్లను నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించాం. జిల్లాకు ఒక కలెక్టరేట్ భవన సముదాయం, జిల్లాకో మెడికల్ కాలేజీలు నిర్మించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక హామీల అమలును మరిచిందన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్నారు ఒక్కరికైనా ఇచ్చారా..? మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం ఇస్తామన్నారు.. ఏమైంది ? అని ప్రశ్నించారు

## జీవన్ రెడ్డి బాటలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ నేతలు.. మరో 25 మంది బీఆర్ఎస్‌లోకి

**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస పాలనపై విసుగు చెందిన ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాలకు చెందిన 25 మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లగులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గౌరవం లభిస్తుందన్నారు.


## ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశు రామ్' మోషన్ పోస్టర్ రిలీజ్




భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశు రామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది. కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం.

## ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!

భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## నభా నటేశ్ నాగబంధం మూవీ.. మరో సాంగ్ రిలీజ్

విరాట్ కర్ణ, నభా నటేశ్, ఐశ్వర్య మీనన్ ప్రధానపాత్రల్లో వస్తోన్న మూవీ నాగబంధం. ఈ మూవీకి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌తో పాటు టీజర్ కూడా చేశారు. వీటికి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీని ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. సుర సుర అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. కనకవ్వ, నల్గొండ గద్దర్, అనురాగ్ కులకర్ణి, కాల భైరవ, మంగ్లీ, సాహితి చాగంటి ఆలపించారు. ఈ పాటను జునైద్ కుమార్, అభే కంపోజ్ చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జులై 3న థియేటర్లలో రిలీజ్ కానుంది.



## 17 రోజుల్లో రూ.200 కోట్లు.. రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా2'

ఇంటర్నెట్‌డెస్క్: మలయాళ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది 'వాళా2'. కొత్త నటీనటులతో సావిన్ ఎస్ఏ రూపొందించిన ఈ మూవీ ఇప్పటివరకూ రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మలయాళ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలో కేవలం 17 రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టం విశేషం. 'వాళా2' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు మార్కును దాటడంతో మరో రికార్డును కూడా సృష్టించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-5 చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీ కన్నా ముందు నెం.1 స్థానంలో లోక చాప్టర్1: చంద్ర' (రూ.300 కోట్లు) ఉండగా ఆ తర్వాత 'ఎల్2: ఎంపురాన్', 'మంజుమ్మల్ బాయ్స్', 'తుడరుమ్', చిత్రాలు ఉన్నాయి. 'వాళా' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన చిత్రమే 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం. మలయాళంలో హిట్ అయిన నేపథ్యంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఏప్రిల్ 24న ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.



## సబ్‌స్క్రిప్షన్ సెగ.. క్లారిటీ ఇచ్చిన టాలీవుడ్ హీరోయిన్

రీసెంట్ టైంలో ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్‌తో యాంకర్ విష్ణుప్రియ లాంటి వాళ్లు లక్షలు సంపాదిస్తున్నారనే విషయం హాట్ టాపిక్ అయిపోయింది. ఇందులో భాగంగా రూ.399 కడితే అర్థ నగ్న వీడియోలు పోస్ట్ చేస్తుందనే ఆరోపణలతో ఈమెపై విజయవాడలో కేసు కూడా పెట్టారు. ఈ ఫిర్యాదు మాటేమో గానీ ఈ వివాదం జరగక ముందు విష్ణుప్రియకు ఉన్న సబ్‌స్క్రైబర్స్ ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరిగారు. ఈమె సంగతి పక్కనబెట్టి తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్లపై పడ్డారు. వకీల్‌సాబ్, మల్లేశం తదితర సినిమాల్లో నటించిన తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ పేరిట లక్షల సంపాదించేస్తుందని విష్ణుప్రియని వదిలేసి ఈమెపై పడ్డారు. దీంతో తప్పక ఈ వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. తను ఈ సబ్‌స్క్రిప్షన్‌ని మొదలుపెట్టింది అంతా ఓ కమ్యూనిటీలా కలిసి ఉండేందుకే అని చెప్పుకొచ్చింది. అలానే తన దినచర్యలో చేసే వాటి గురించి చెప్పేందుకే ఈ సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టానని చెబుతూ.. గతేడాది ఏప్రిల్ 7వ తేదీన పోస్ట్ చేసిన వీడియోని ఇప్పుడు షేర్ చేసింది. ఈ వీడియోలో అనన్య.. ఓం నమః శివాయ మంత్రాన్ని 21 రోజులు 108 సార్లు చదివితే మనసు ప్రశాంతంగా మారుతుందని చెబుతూ కనిపించింది. అలా 2025లోనే సబ్‌స్క్రిప్షన్ గురించి వీడియో చేసి రిలీజ్ చేశానంటూ అనన్య క్లారిటీ ఇచ్చింది. ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ గురించి కొన్ని అనవసరమైన కామెంట్లు చూస్తున్నానని, అందుకే వివరణ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ వీడియో ద్వారా తను సబ్‌స్క్రిప్షన్‌లో గ్లామరస్ ఫొటోలు గానీ, బూతు కంటెంట్ గానీ పోస్ట్ చేయట్లేదని పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేసింది. మరి ఇప్పుడైనా ఈమెపై విమర్శలు తగ్గుతాయా లేదా అనేది చూడాలి?

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,